APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 40 | జూలై 02 గురువారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర

తమిళనాడులో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. 15 మంది టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి, ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీవీకే ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమిళనాడు ఇంటెలిజెన్స్ అధికారులు ఈ కుట్రపై దర్యాప్తు చేపట్టారు.టీవీకే పార్టీ ఎమ్మెల్యే ఎన్ ఇళయరాజా కొద్దిరోజుల క్రితం చెన్నై పోలీసులను ఆశ్రయించారు. చెన్నైకి చెందిన ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్ ఉద్యోగిపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో.. 'తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టమని ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్‌కు చెందిన వ్యక్తి నాతో చెప్పాడు.

## పాటల హక్కుల వివాదం.. ఇళయరాజాకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు 134 సినిమాల పాటల యాజమాన్య హక్కులకు సంబంధించిన కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గతంలో జారీ చేసిన మధ్యంతర నిషేధాజ్ఞను ఎత్తివేయాలని ఇళయరాజా దాఖలు చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో ప్రస్తుతం అమల్లో ఉన్న మధ్యంతర ఉత్తర్వులు యథాతథంగా కొనసాగనున్నాయి. ఈ వివాదంలో ప్రముఖ సంగీత సంస్థ సారేగామా (ఝుతీవస్త్రుఝు) 134 చిత్రాల్లోని పాటలపై తమకే కాపీరైట్ హక్కులు ఉన్నాయని కోర్టుకు తెలిపింది. మరోవైపు, తాను స్వరపరిచిన పాటలపై తనకూ హక్కులు ఉన్నాయని ఇళయరాజా వాదిస్తున్నారు. ఈ అంశంపై ఇరు పక్షాల మధ్య న్యాయపోరాటం కొనసాగుతోంది.

# జపాన్ కు 50వేల మంది..

# ప్రపంచానికి శ్రమశక్తి కేంద్రంగా భారత్..



ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతోంది. ఒకప్పుడు చైనా ప్రపంచానికి తయారీ కేంద్రంగా ఎదిగితే.. ఇప్పుడు భారత్ ప్రపంచానికి మానవ వనరుల కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా వృద్ధాప్యం, యువ కార్మికుల కొరత పెరుగుతుండగా.. భారత్ మాత్రం ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా కలిగిన దేశంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో హర్యానా రాష్ట్రం నుంచి దాదాపు 50 వేల మంది యువతను వివిధ రంగాల్లో ఉద్యోగాల కోసం జపాన్‌కు తీసుకెళ్లే ప్రణాళిక కొత్త చర్చకు తెరలేపింది. ాశ్రీంశీ =ఝుఃస – బీజేపీ విస్తరణ.. జిల్లాకో ఫార్ములా.. ! ఇది కేవలం ఉద్యోగాల నియామకం మాత్రమే కాదు. ప్రపంచ కార్మిక మార్కెట్‌లో భారత్ స్థానం ఎలా మారుతోందో చెప్పే కీలక సంకేతం కూడా. ఒకప్పుడు తక్కువ వేతనాలకు గల్ఫ్ దేశాలకు మాత్రమే వెళ్లే భారతీయ కార్మికులు, ఇప్పుడు జపాన్, జర్మనీ, ఇటలీ, దక్షిణ కొరియా వంటి అభివృద్ధి చెందిన దేశాలకు కూడా భారీ సంఖ్యలో అవకాశాలు పొందుతున్నారు. జపాన్ ప్రస్తుతం తీవ్ర జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యధిక వృద్ధ జనాభా కలిగిన దేశాల్లో అది ఒకటి. పుట్టే పిల్లల సంఖ్య ఏటా తగ్గుతుండగా, పదవీ విరమణ చేసే ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. ఫలితంగా నిర్మాణం, తయారీ, వ్యవసాయం, ఆరోగ్య సేవలు, హాస్పిటాలిటీ, నర్సింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో భారీగా కార్మికుల కొరత ఏర్పడింది. ఈ లోటును భర్తీ చేయడానికి జపాన్ ప్రభుత్వం విదేశీ నైపుణ్య కార్మికులకు ద్వారాలు తెరిచింది. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు భారత్ ముందుకు వస్తోంది. ముఖ్యంగా హర్యానా ప్రభుత్వం జపాన్ సంస్థలతో కలిసి ప్రత్యేక శిక్షణ, జపనీస్ భాషా బోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి వేలాది మంది యువతను అంతర్జాతీయ ఉద్యోగాలకు సిద్ధం చేస్తోంది. ఈ పరిణామం వెనుక మరో ఆసక్తికరమైన ఆర్థిక కోణం కూడా ఉంది. ప్రపంచీకరణ తొలి దశలో తయారీ పరిశ్రమలు చౌక శ్రమ కోసం చైనాకు వెళ్లాయి. ఇప్పుడు అదే ప్రపంచం చౌకగా, నైపుణ్యంతో కూడిన మానవ వనరుల కోసం భారత్ వైపు చూస్తోంది. అంటే ఉత్పత్తులు మాత్రమే కాదు.. మానవ శక్తి కూడా ప్రపంచ వాణిజ్యంలో కీలక ఎగుమతి వనరుగా మారుతోంది. భారత్‌కు ఇది విదేశీ మారకద్రవ్య ఆదాయం పెరిగే అవకాశం విదేశాల్లో పనిచేసే భారతీయులు ప్రతి సంవత్సరం పంపే రెమిటెన్సులు ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో ఉన్నాయి. మరింత మంది అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాలు పొందితే విదేశీ మారక నిల్వలు పెరగడమే కాకుండా, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుంది. అయితే ఈ విజయాన్ని కేవలం "చౌక లేబర్" కోణంలో మాత్రమే చూడడం సరైంది కాదు. భారత యువతకు నాణ్యమైన శిక్షణ, అంతర్జాతీయ ప్రమాణాల నైపుణ్యాలు, విదేశీ భాషలపై పట్టు కల్పించడం అత్యంత అవసరం. నైపుణ్యం లేకుండా కేవలం తక్కువ వేతనాల కోసం కార్మికులను పంపితే, భారత్ విలువ ఆధారిత మానవ వనరుల దేశంగా ఎదగలేకపోతుంది. ప్రభుత్వాలు కూడా ఈ అవకాశాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకోవాలి. ప్రతి రాష్ట్రంలో అంతర్జాతీయ స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి జర్మన్, జపనీస్, కొరియన్ వంటి భాషల్లో శిక్షణ ఇవ్వాలి. విదేశీ ఉద్యోగాలకు అవసరమైన సర్టిఫికేషన్లు, వృత్తి నైపుణ్యాలు, సాంస్కృతిక అవగాహన కల్పిస్తే భారతీయ కార్మికులకు మరింత గౌరవప్రదమైన ఉద్యోగాలు లభిస్తాయి. ఇక మరోవైపు దేశీయ పరిశ్రమలు కూడా దీనిని హెచ్చరికగా తీసుకోవాలి. నైపుణ్యం కలిగిన యువత భారీగా విదేశాలకు వెళ్లడం వల్ల భవిష్యత్తులో దేశంలోనే కొన్ని రంగాల్లో నిపుణుల కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల దేశీయ పరిశ్రమలు కూడా పోటీ వేతనాలు, మెరుగైన పని వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉంది. హర్యానా నుంచి 50 వేల మందిని జపాన్‌కు తీసుకెళ్లే ఈ కార్యక్రమం కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం కాదు. ఇది ప్రపంచ ఉద్యోగ విపణిలో భారత్ పెరుగుతున్న ప్రాధాన్యానికి ప్రతీక. ఒకప్పుడు ప్రపంచానికి ఐటీ నిపుణులను అందించిన భారత్, ఇప్పుడు ఆరోగ్య సేవలు, తయారీ, నిర్మాణం, వ్యవసాయం, సేవారంగాలకు కూడా విశ్వసనీయ మానవ వనరులను అందించే దేశంగా ఎదుగుతోంది. ప్రపంచం నేడు చమురు, బంగారం, సహజ వనరుల కోసం మాత్రమే పోటీ పడటం లేదు. నైపుణ్యం కలిగిన యువ మానవ వనరుల కోసం కూడా పోటీ పడుతోంది. ఆ పోటీలో భారత్‌కు అపారమైన ఆధిక్యం ఉంది. అయితే ఆ ఆధిక్యాన్ని కేవలం తక్కువ వేతనాల కార్మికుల సరఫరాదారుగా కాకుండా, ప్రపంచానికి అత్యున్నత నైపుణ్యాల మానవ వనరులను అందించే దేశంగా మార్చగలిగితేనే నిజమైన ఆర్థిక శక్తిగా భారత్ నిలుస్తుంది. హర్యానా--జపాన్ ఒప్పందం ఆ దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పుకోవచ్చు.

# లోకేశ్ పనితీరుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు




ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. విద్యా శాఖ మంత్రిగా దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కృషి చేస్తూ, ఎన్నో సంస్కరణలు విజయవంతంగా అమలు చేస్తున్న లోకేశ్‌ను రాఅనంతపురం, జులై 1: ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. విద్యా శాఖ మంత్రిగా దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కృషి చేస్తూ, ఎన్నో సంస్కరణలు విజయవంతంగా అమలు చేస్తున్న లోకేశ్‌ను రాష్ట్రపతి అభినందించారు. ఈ సంస్కరణలు కొనసాగాలని సూచించారు. ఈరోజు(బుధవారం) అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి హాజరై తిరిగి వెళుతున్నప్పుడు రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు హెలికాప్టర్ వరకు మంత్రి లోకేశ్ వెళ్లారు. తన దగ్గరకు మంత్రిని పిలిచిన రాష్ట్రపతి.. ఏపీలో విద్యాసంస్కరణలు, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు చాలా బాగున్నాయని అభినందించారు. వీటిని కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు కేంద్రంగా సాగుతున్న విద్యా వ్యవస్థలో మార్పులు వారి బంగారు భవిష్యత్తుకు మార్గం వేస్తాయని రాష్ట్రపతి అన్నారు. స్నాతకోత్సవంలో మంత్రి లోకేశ్ ప్రసంగం స్ఫూర్తివంతంగా సాగిందని అభినందించారు. సభకు హాజరైన గ్రాడ్యుయేట్స్‌కు మంచి సందేశం ఇచ్చారని లోకేశ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు.

# మృత్యుంజయుడు: 6 రోజుల పాటు శిథిలాల కిందే.. ప్రాణాలతో బయటపడ్డ మూడేళ్ల చిన్నారి




వెనిజులాలో సంభవించిన వరుస భూకంపాలు సృష్టించిన భీభత్సం అంతా ఇంతా కాదు. ఎటు చూసినా కుప్పకూలిన భవనాలు, క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం అంధకారంలో మునిగిపోయింది. అయితే ఈ మహా విధ్వంసం మధ్య ఒక అద్భుతమైన ఘటన వెలుగుచూసింది. చావుతో పోరాడి, మృత్యువును జయించిన ఒక మూడేళ్ల బాలుడి కథ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరినీ కదిలిస్తోంది. ఏకంగా ఆరు రోజుల పాటు ఆహారం, నీరు లేకుండా శిథిలాల కిందే చిక్కుకున్న ఆ చిన్నారి సజీవంగా బయటపడటం స్థానికులను, రెస్క్యూ సిబ్బందిని సైతం ఆశ్చర్యంలో ముంచెత్తింది. జూన్ 24న ఉత్తర వెనిజులాను వణికించిన రెండు భారీ భూకంపాల ధాటికి లా గువైరా రాష్ట్రంలోని 'లాస్ కొరాలెస్ గార్డెన్' అనే బహుళ అంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ క్రమంలోనే ఆ మూడేళ్ల బాలుడు భవన శిథిలాల కింద చిక్కుకుపోయాడు. విపత్తు జరిగి ఆరు రోజులు కావస్తుండటంతో ఆశలు వదిలేసుకుంటున్న తరుణంలో సహాయక చర్యలు ముమ్మరం చేసిన రెస్క్యూ బృందాలకు ఒక అద్భుతం ఎదురైంది. శిథిలాలను జాగ్రత్తగా తొలగిస్తున్న సమయంలో అక్కడ స్వల్ప కదలికలను సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై ఎంతో శ్రమించి బాలుడిని సురక్షితంగా బయటకు తీశారు. ఆ చిన్నారి ప్రాణాలతో ఉన్నాడని తెలియగానే అక్కడున్న రెస్క్యూ సిబ్బంది, స్థానికులు ఆనందంతో హర్షధ్వానాలు చేశారు. బాలుడిని వెంటనే ప్రాథమిక చికిత్స అందించి సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే ఆశ్చర్యకరంగా అంత పెద్ద భవనం కూలినా చిన్నారికి ఎలాంటి తీవ్రమైన గాయాలు కాలేదని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, అతను కోలుకుంటున్నాడని అధికారులు తెలిపారు. సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలు ఈ ఘటనకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. అంత చిన్న వయసులో కనీసం తాగడానికి నీరు కూడా లేకుండా ఆరు రోజుల పాటు ఆ చీకటి శిథిలాల మధ్య ఎలా ప్రాణాలు నిలబెట్టుకున్నాడో అంటూ నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు ఆ చిన్నారిని "మిరాకిల్ బాయ్" అని అభివర్ణిస్తూ, అతని ధైర్యసాహసాలను అభినందిస్తున్నారు. వెనిజులాలో కొనసాగుతున్న మృతుల వేట జూన్ 24న సంభవించిన ఈ వరుస భూకంపాలు వెనిజులాను అతలాకుతలం చేశాయి. ముఖ్యంగా ఉత్తర ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇప్పటివరకు 1,700 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 5,000 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వేలాది ఇళ్లు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు నేలమట్టమయ్యాయి. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది. అయినప్పటికీ రెస్క్యూ బృందాలు వెనకడుగు వేయకుండా శ్రమిస్తున్నాయి. 'గోల్డెన్ అవర్స్' దాటినా లభించిన ప్రాణం! సాధారణంగా భూకంపం సంభవించిన తర్వాత తొలి 72 గంటలను 'గోల్డెన్ అవర్స్' గా పరిగణిస్తారు. ఈ సమయంలో శిథిలాల కింద చిక్కుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఆ సమయం దాటితే బతికే అవకాశాలు క్షీణిస్తాయి. కానీ, ఈ చిన్నారి విషయంలో ఆ నియమం తప్పింది. ఆరు రోజుల తర్వాత కూడా బాలుడు సురక్షితంగా బయటపడటం రెస్క్యూ బృందాల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

# హే రామ్ సేవ్ ఆంధ్ర

## మాజీ సీఎం జగన్

**రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలన పెరుగుతోంది**

**కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ కూటమి ప్రభుత్వం చలి కాగుతోంది.**

**ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పేరుతో ప్రభుత్వం వైసీపీ ఓట్లను తొలగిస్తోంది**

**రాజధాని అమరావతిలో జరుగుతున్న అక్రమాలు వెలుగు చూస్తాయని భయంతో వైసీపీనేతలపై దాడులకు దిగారు**

**హే రామ్ సేవేంద్ర నినాదానికి పిలుపునిచ్చిన వైఎస్ జగన్**



అమరావతి : ఏపీలో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు దిగజారి పోతున్న శాంతి భద్రతలు, అరాచక పాలన నుండి ప్రజలను కాపాడాలంటూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో "హే రామ్... సేవ్ ఆంధ్ర" అనే నినాదానికి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని, అరాచక పాలన రాజ్యమేలుతోందని ఆరోపిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 'రూల్ ఆఫ్ లా' పక్కకుపోయి, 'రూల్ ఆఫ్ ఫియర్' (భయానక వాతావరణం) కొనసాగుతోందని జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. , చట్టం అధికార పార్టీ గుప్పిట్లో ఉన్నాయని, సామాన్యులు స్టేషన్‌కు వెళ్లాలన్నా భయపడే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కుల, మత ప్రతిపాదికన దారుణమైన రాజకీయాలు చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పేరుతో ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఓట్ల తొలగింపుతోనే ఆగిపోలేదని, రాష్ట్రంలో కుల, మతాల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపిందని జగన్ అన్నారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ఇలాంటి పరిణామాలు కనిపిస్తున్నాయని, అధికార పదవుల్లో ఉన్నవారే దళితులు, దళిత క్రైస్తవులు, ఇతర బడుగు, బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలను బహిరంగంగా కించపరుస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదని జగన్ ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోవాల్సింది పో వాటిని పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు (తరువాయి 3వ పేజీలో)

# నేను బటన్ నొక్కే వ్యక్తిని కాదు

## ప్రజల్లో ఉండే వ్యక్తిని: సీఎం చంద్రబాబు



నెల్లూరు : పేదలను ఆనందంగా చూడాలన్నదే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం పున్నపువారిపాలెంలో నిర్వహించిన ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నామని.. 62.20 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్పారు. 28 కేటగిరీలకు పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. పేదల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు తీసుకువస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. 'నేను బటన్ నొక్కే వ్యక్తిని కాదు.. ప్రజల్లో ఉండే వ్యక్తిని' అని స్పష్టం చేశారు. ఒక నెలలో తీసుకోకపోయినా..3 నెలలకు ఒకేసారి పెన్షన్ ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి తాను, డిప్యూటీ సీఎం పవన్ కలిసి ముందుకొచ్చామని సీఎం తెలిపారు. అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలికామని.. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మనమిత్ర యాప్ తెచ్చామని అన్నారు. మనమిత్ర యాప్‌లో ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇప్పుడిప్పుడే అన్ని డిపార్ట్‌మెంట్లను గాడిలో పెడుతున్నామని వెల్లడించారు. పారిశ్రామిక అభివృద్ధిలో ఏపీ చాలా ముందుందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేస్తామని చెప్పారు. కేంద్రాన్ని ఏం అడిగినా సాయం చేస్తోందన్నారు. దేశంలోనే నం.1 జిల్లాగా నెల్లూరును మారుస్తామని వెల్లడించారు. నెల్లూరుకు 27 భారీ పరిశ్రమలు వస్తున్నాయని.. దేశంలోనే మెగా ఫర్నిచర్ పార్క్ గూడూరులో వస్తోందని తెలిపారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయన్నారు. నదుల అనుసంధానమే నీటి సమస్యకు పరిష్కారమని చెప్పుకొచ్చారు. వెలిగొండను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. భవిష్యత్తులో అన్ని ఏసీ బస్సులే ఉంటాయన్నారు. పీ4 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదవాళ్లందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.

ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని.. గత ఏడాది జూన్‌లోనే ప్రాజెక్టులకు నీళ్లు వచ్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి జులై వచ్చినా.. ప్రాజెక్టులకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాలు లేక కృష్ణా, గోదావరి నుంచి నీళ్లు వచ్చేలా లేవన్నారు. గోదారి–కావేరి అనుసంధానం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల అన్నింటి ధరలూ పెరుగుతున్నాయన్నారు. కష్టాలు వచ్చిన సమయంలో తెలివిగా వ్యవహరించాలని అన్నారు. దేశం నాకేం ఇచ్చింది కాదు.. దేశానికి నేనేం ఇచ్చానని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం కోసమే తన ప్రయత్నమని తెలిపారు. రాష్ట్రంలో ఓ గొడ్డలి పార్టీ ఉందని.. ప్రజలు కూడా ఆ పార్టీని గొడ్డలి పార్టీగానే పిలవాలంటూ సీఎం వ్యాఖ్యానించారు. గొడ్డలి పార్టీ నుంచి రోజుకో ఫేక్ న్యూస్ వస్తోందని మండిపడ్డారు. కులం, మతం, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే అందరూ మద్దతు ఇచ్చారని.. అధికారంలోకి వచ్చాక అమరావతిపై మాట మార్చారని విమర్శించారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని.. ఇప్పుడు మావిగన్ అంటున్నారని ఫైర్ అయ్యారు.

# మీడియాను మంచికే వాడదాం

తునిమండలం చిక్కుళ్ళ అగ్రహారం నుండి జూన్ 6వ తేదీన 2 సం.ల పాప జ్ఞానేశ్వరి తప్పిపోయి మూడు వారాలు గడచినప్పటికీ పాప ఆచూకి తెలియలేదు. జ్ఞానేశ్వరి తప్పిపోవడం వెనుక కిడ్నాపర్ల హస్తం ఉందని కొందరు, కొండచిలువ మింగేసి వుంటుందని కొందరు, బావిలోనో, చెరువులోనే పడిపోయిందని కొందరు, చేతబడి చేసి వుంటారని కొందరు, కాదు కాదు తల్లిదండ్రులే చంపేసి వుంటారని మరి కొందరు ఇలా ఎవరికి వారు తమకు తోచిన ఊహాగానాలు చేస్తూ యూట్యూబ్‌లో పెడుతున్నారు. మరి కొందరైతే జ్ఞానేశ్వరి తల్లి అస్సలు ఏడవడం లేదని కామెంట్ చేస్తున్నారు. 2 సం.రాల పాప కనిపించకపోయిందంటే ఆ కన్నతల్లి, కంగారు పడకుండా, బాధపడకుండా ఎలా వుంటుంది. చిన్న పాప కదా దారి తప్పి ఎటో వెళ్ళి వుంటుంది దొరుకుతుంది అనే ఆశతో వుంటుంది. కానీ పాప కనిపించకపోవడంతో ఆ తల్లి టెన్షన్‌లో వుండి వుంటుంది. కొందరికైతే టెన్షన్‌లో ఏడుపు రాకపోవచ్చు. అంతే కాని తల్లికి బాధ లేదు, ఏడ్వడం లేదు అని అనడం సమంజసం కాదు. ఆ తల్లి 24 గం.లు ఏడుస్తూనే వుండాలా? ఎన్నో సంవత్సరాలు మనలో వున్న మన కుటుంబ సభ్యులు చనిపోతేనే మనం కాసేపో, కొన్ని గంటలో ఏడ్చి వూరుకుంటామే కాని రోజులు తరబడి ఏడుస్తూ వుండము కదా? జ్ఞాపకం వచ్చినపుడు బాధపడతాము. అంతే కాని రోజులు తరబడి ఎవ్వరూ బాధపడరు. అటువంటిది పాప తప్పిపోయింది. అంతే కాని చనిపోలేదు కదా? తప్పిపోయిన పాప ఈరోజు కాకపోతే రేపైనా వస్తుందేమో అనే ఆశ ఆ తల్లికి వుంటుంది కదా? ఏడిస్తేనే ప్రేమ వున్నట్లా? ఆ తల్లికి వుండే బాధ ఆ తల్లికి వుంటుంది. కొందరు బిగ్గరగా ఏడిస్తే, కొందరు నెమ్మదిగా ఏడుస్తారు, మరి కొందరు కుమిలి కుమిలి లోలోపల బాధపడతారు. అంతే కాని పాప తల్లి అస్సలు ఏడ్వడమే లేదు అనడం సరికాదు. ఇటువంటి పిచ్చి పిచ్చి కామెంట్స్ చేయకుండా చేతనైతే పాప ఆచూకి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే బావుంటుంది. పాప ఫోటో ముద్రించిన కరపత్రాలు జనావాసాలలోనికి చేరేటట్లు చేయాలి. ప్రభుత్వం పాప ఆచూకి తెలిపిన వారికి నజరానాగా లక్షరూపాయలు ఎలాను ప్రకటించింది కదా? ఊహాగానాలు మాని వీలైతే ఆ డబ్బును పొందేందుకు ప్రయత్నాలు చేస్తే మంచిది. గోరుచుట్టు మీద రోకలి పోటులా మన కామెంట్స్ వుండకూడదు. వీలైతే ఆ పాప తల్లికి ధైర్యం చెప్పేలా మీరు చేసే రీల్స్ వుండాలి. సోషల్ మీడియా ఒక్కోసారి పిచ్చి వాని చేతిలో మారిందా? అనే అనుమానం వస్తుంది. దుష్ప్రచారాలను మాని మంచిగా మీడియాను ఉపయోగించుకుంటే మంచిది. తొందరగా జ్ఞానేశ్వరి తల్లి ఒడికి చేరాలని, ఆ తల్లి శోకాన్ని తీర్చాలని కోరుకుందాం!



– గొర్రెల సత్యవతి, సెల్ : 9492387819

# చిన్నారులకు మంచి సేవలు అందించాలి : ఎమ్మెల్యే



పెద్దాపురం, జూలై 1, జి ఎస్ బి వార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నందున లక్ష్యాన్ని సాధించేందుకు అంగన్వాడీలు మంచి సేవలు అందించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ జి ఉష ఆధ్వర్యంలో అంగన్వాడి ఖాళీల భర్తీకి గానూ వర్కర్ల కు, హెల్పర్ లకు నియామక ఉత్తర్వులు ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తగా విధుల్లో చేరుతున్న ప్రతి ఒక్కరు అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. నియోజకవర్గంలో ఒక అంగన్వాడీ వర్కర్ పోస్ట్, 22 హెల్పర్ పోస్ట్ లకు సంబంధించి ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందిస్తున్నట్టు సిడిపివో ఉష తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు రోజు మాట్లాడుతూ అంగన్వాడీలకు వచ్చే పౌష్టికాహారాన్ని చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు కచ్చితంగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రంగనాగ్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, నాయకులు అడబాల కుమారస్వామి, నూనె రామారావు, బలుసు వాసు, ఎలిశెట్టి నాని, రేలంగి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే



పెద్దాపురం, జులై 1, జి ఎస్ బి వార్త : పేదలకు ఎన్టీఆర్ పింఛన్ పథకం ఆర్థిక భరోసాను ఇస్తుందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన రాజప్ప పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం పెద్దాపురం నూతనంగా నిర్మిస్తున్న ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, రాష్ట్ర నాయకులు రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మర్డర్ కేసులో నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష



పెద్దాపురం, జూలై 1, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ స్వీయ పర్యవేక్షణలో మర్డర్ కేసుల ట్రయల్స్‌ను వేగవంతం చేస్తూ కాకినాడ జిల్లా పోలీసులు మరో కీలక కేసులో విజయవంతమైన తీర్పు సాధించారు. ఈ మేరకు ఈ తీర్పుకు సంభందించి పెద్దాపురం డి ఎస్పీ ఎబిజి తిలక్ బుధవారం వివరాలు వెల్లడించారు. 2016లో పెద్దాపురం మండలం చినబ్రహ్మదేవం గ్రామంలో జరిగిన ఘటనలో మృతుడు బాట్రెడ్డి స్వామి అనే బురిబాబు తన మేనకోడలు తాళిశెట్టి దేవి "పసుపు-కుంకుమ"గా పొందిన రెండు ఎకరాల భూమిని విక్రయించిన విషయమై ప్రశ్నించడంతో వారి మధ్య వివాదం నెలకొంది. అనంతరం మృతుడు దేవిపై దాడి చేయడంతో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ జరగగా, తన తప్పును అంగీకరించాడు. అయితే అప్పటి నుంచి దేవి కుటుంబ సభ్యులు మృతుడిపై కక్ష పెంచుకున్నారు. ఈ క్రమంలో 2016 మే 30న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఏ1 ముద్దాయి ఆచంట శివ, ఏ2 ముద్దాయి ఆచంట గోపాలస్వామి అనే గబ్బర్ సింగ్, ఏ3 ముద్దాయి ఆచంట వెంకన్న, ఏ4 ముద్దాయి ఆచంట గోపాలస్వామి అనే తాతయ్యకాపులు కర్రలతో మృతుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం అతడిని పెద్దాపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

మృతుడి అన్నయ్య బాట్రెడ్డి గోవింద్ ఫిర్యాదు మేరకు పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ వై సతీష్ కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి సీఐ కె శ్రీధర్ కుమార్ దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులను 2016 జూన్ 8న అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. ఆ కేసు ట్రయల్ రన్ జరగగా ఇటీవల జరిగిన ట్రయల్‌లో ప్రభుత్వ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె వినయ తేజ బలమైన వాదనలు వినిపించగా, 7వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్ సరస్వతి ఈ కేసులో నలుగురు నిందితులకు బుధవారం యావజ్జీవ కఠిన కారాగార శిక్ష తో పాటు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్టు డి ఎస్పీ తిలక్ తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కేసు దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించిన అప్పటి దర్యాప్తు అధికారి శ్రీధర్ కుమార్, అప్పటి పెద్దాపురం ఎస్‌డీపీఓ డి శ్రీహరి రాజు, ప్రస్తుత ఎస్‌డీపీఓ ఎబిజి తిలక్, సీఐ వైఆర్కె శ్రీనివాస్, ఎస్ఐ వి మౌనిక, కోర్టు లైజన్ ఆఫీసర్ డిఎన్ఎస్డి సాయి వెంకటేశ్వరావులతో పాటు ప్రభుత్వ తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించిన ఎం ధనుజయ రావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె వినయ తేజను ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా ఎస్పీని కలిసిన మాజీ ఎంపీ భరత్

## తమ పార్టీ బీసీ నాయకుడు పై పెట్టిన పీడి చట్టాన్ని ఉపసంహరించాలని విజ్ఞప్తి
## ఎమ్మెల్యే ఒత్తిడితో పోలీసులు వేధింపులు



రాజమహేంద్రవరం జూలై 1 జీఎస్బి వార్త : రాజమహేంద్రవరం, వైయస్సార్సీపి పార్టీ నగర వైసిపి బీసీ నాయకుడు పీతా రామకృష్ణ పై పెట్టిన పీడి చట్టాన్ని ఉపసంహరించాలని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల రామకృష్ణ ను నగర పోలీసులు పీడీ యాక్ట్ కింద అరెస్ట్ చేసి జైలుకు పంపించడం పంపించిన సంగతి విధితమే. ఈ సందర్భంగా ఎస్పీతో మాజీ ఎంపీ మాట్లాడుతూ, నగరంలో రామకృష్ణ తమ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని, అధికార పార్టీ నాయకులు చేసే అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించడం తో పెంచుకున్నాడన్నారు. అతనిపై 12 కేసుల్లో ఇరికించడంతో పాటు రౌడీ షీట్ కూడా తెరిసారని ఎస్పి దృష్టికి తెచ్చారు. ఈ కేసులపైన , రౌడీ షీట్ పై పోలీసుల వేధింపుల నుంచి మినహాయించాలని హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. దాంతో హైకోర్టు 10 కేసులు కొట్టి వేసిందని, కేవలం రెండు కేసులు మిగిలాయని, వాటిని ఆధారం చేసుకుని నగర ఎమ్మెల్యే ఒత్తిడితో పోలీసులు వేధింపులు గురి చేస్తున్నారని చెప్పారు. నగరంలో స్థానిక 40 వార్డులో అధికార పార్టీకి చెందిన రెండు గ్రూపుల మధ్య పేకాట, బ్రాకెట్ వంటి నేరపూరిత కార్యకలాపాల నిర్వహణలో విభేదాలు తలెత్తి కొట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘర్షణలో ఒక వర్గాన్ని తలలు పగిలిపోగా బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే ఎమ్మెల్యే దెబ్బలు తిన్నవారిపై సానుభూతి చూపించక, న్యాయం చేయకపోగా తిరిగి వారిపై మరొక కేసు నమోదు చేయించారని ఎస్పి దృష్టికి తెచ్చారు. పైగా ఆ వార్డులో పాటు నగరంలో ఏ వార్డులోనూ ప్రతిపక్ష వైసిపి పార్టీ వారిని, చివరకు మాజీ ఎంపీ ని సైతం తిరగనిచ్చేది లేదని అధికార పార్టీ నాయకులు, అనుచరులు బహిరంగంగా సవాళ్లు చేసి శాంతి భద్రతల సమస్యను సృష్టించారని తెలిపారు. ఈ నేపథ్యంలో శెట్టిబలిజ సంఘీయులు వాసంశెట్టి గంగాధర్ గారి ఆధ్వర్యంలో సంఘీయుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం, ఆ సమావేశంలో మాజీ రాజ్య సభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మరియు సంఘం పెద్దలు తమ వర్గీయుని మీద ఈ విధమైన చర్యలు సహించేది లేదని తనకి న్యాయం జరగని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని చెప్పారని భరత్ యస్. పి గారికి వివరించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే ఒత్తిడితో పోలీసులు రామ కృష్ణను కేసులతో సంబంధం లేకపోయినా అక్రమంగా పిడి చట్టాన్ని ప్రయోగించి సెంట్రల్ జైలుకు పంపించడం తో అతని కుటుంబం ఇబ్బందులు పాలు అయిందన్నారు. మాజీ ఎంపీ భరత్ చెప్పిన విషయాలన్నీ పరిశీలిస్తానని ఎస్ పి సానుకూలంగా స్పందించారని భరత్ తెలిపారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు

## తెలుగు యువత అధ్యక్షుడు గల్లా రాము



అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రతినెల పింఛన్లు పంపిణీ చేయడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ దే యమని జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు గల్లా రాము అన్నారు గోకవరం మండలంలోని గాదెలపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో గల్లా రాము పాల్గొని వివిధ రకాలుకు చెందిన 232మంది లబ్ధిదారులకు సోమవారం 9,82,000 లక్షల రూపాయల పింఛను సొమ్మును లబ్ది దారులకు గల్లా రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధులకువి తంతువులకు అందజేస్తున్న ఈ సొమ్మును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు

# పేదల సంక్షేమం.. కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్లు పంపిణీ



అన్నవరం, (జి యస్ బి వార్త), జులై - 01 : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, సంక్షేమాన్ని,అభివృద్ధిని సమపాలల్లో ముందుకు తీసుకువెళ్లగలిగిన సత్తా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే ఉందని శంఖవరం మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ అన్నారు. సామాజిక పెన్షన్లు పంపిణీలో భాగంగా, నూతనంగా మంజూరైన పెన్షన్లను, బుదవారం అన్నవరం హరిజనపేట నందు నేరుగా లబ్ధిదారుల వద్దకే వెళ్లి పంపిణీ చేపట్టారు. అలాగే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బొమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ,దేశంలోకెల్లా అధిక మొత్తంలో పెన్షన్లు ఇస్తుంది ఆంధ్రప్రదేశ్ లోనేనన్నారు. పెన్షన్ల సొమ్ము గత ప్రభుత్వ ఇచ్చిన రూ.2,500/- నుండి ఒకేసారి 4000/- రూపాయలకు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని, అదేవిధంగా రూ. 15 వేల వరకు అత్యధిక మొత్తంలో పెన్షన్స్ అందజేస్తున్న ప్రభుత్వం ఇదేనన్నారు. అదే విధంగా మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,మహిళల రక్షణకు, వారి సంక్షేమానికి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ప్రత్యేక చట్టం,ఉచిత బస్సు పథకం వంటివి వారికిచ్చే ప్రాధాన్యతకు నిదర్శణమన్నారు. పేదల కలలు సాకారమవ్వాలంటే తమ నాయకులు, చంద్రబాబు, లోకేష్ బాబు వల్లే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రాజాల చిట్టిబాబు, మడ్డు వీరబాబు,పలివెల సతీష్ తదితరులు ఉన్నారు.

# ఏపీ ఆర్ చౌదరికి శుభాకాంక్షలు తెలిపిన గోకవరం మండల బిజెపి గోకవరం



గోకవరం జూలై 1 జి ఎస్ బి వార్త, రాజానగరం నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు ఎపిఆర్ చౌదరి బిజెపి అనకాపల్లి జిల్లా ఇన్చార్జిగా ఎన్నికైన సందర్భంగా గోకవరం మండలం బిజెపి నాయకులు బుధవారం ఉదయం కోరుకొండ లోని బిజెపి కార్యాలయంలో ఏపీ ఆర్ చౌదరిని కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మట్ట మంగరాజు ,గోకవరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆదివిష్ణు తదితరులు మాట్లాడుతూ ఏపీ ఆర్ చౌదరి నాలుగు దశాబ్దాలుగా బిజెపిలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరము అహోరాత్రులు పని చేస్తూ నియోజకవర్గంలో బిజెపి అభివృద్ధికి అలుపెరుగని కృషి చేస్తున్నారని ఆయన సేవలను గుర్తించే రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివి ఎన్ మాధవ్ ఏపీ ఆర్ చౌదరిని అనకాపల్లి జిల్లా బిజెపి ఇన్చార్జిగా నియమించడం జరిగిందని చౌదరి పార్టీకి చేసిన సేవలను రాష్ట్ర నాయకత్వం గుర్తించిందని, ఇదేవిధంగా చౌదరి మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజా సేవ చేయాలని ఆయన నాయకత్వంలో రాజనగరం నియోజకవర్గంలో బిజెపి మరింత బలోపేతం అవ్వాలని గతంలో ఆయన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గా పనిచేసి జిల్లాలో బిజెపి పటిష్టతకు కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి , జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, ఇటీవల బీజేపీలో చేరిన యువ నాయకుడు కర్రీ సూర్య మణికంత, తామర్ల రాంబాబు, తొట్టా మల్లేశ్వరరావు, ముక్కా శ్రీను కోరుకొండ మండల బిజెపి అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు తగరంపూడి గణపతి, జాజుల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాష్ట్రాభివృద్ధికై ప్రార్థనలు



కాకినాడ (జిఎస్ బి వార్త) : కాకినాడ దుమ్ములపేట విక్టరీ రివైవల్ సెంటర్ నందు క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వంద మంది పాస్టర్స్ రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్ధనలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు, దైవజనుడు మోసా అబ్రహం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రి నారా లోకేష్,రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు తలపెట్టిన ప్రతి ప్రాజెక్టు పూర్తి కావాలని అంతేకాదు అమరావతి నిర్మాణానికి ఏ శక్తులు అడ్డుపడలేవని 2028 కల్లా అమరావతి,పోలవరం పనులు పూర్తి అయ్యేంతవరకు మా ప్రార్ధనలు మీతో ఉంటాయని దీని కొరకే ప్రతి నెల రాష్ట్ర క్షేమం కొరకు వందలాది మంది పాస్టర్స్ ప్రార్థిస్తున్నారని తెలియజేశారు. బిషప్ ప్రసాద్ పాల్ మాట్లాడుతూ క్రైస్తవ నాయకుల యొక్క ప్రార్థన నిష్ప్రయోజనం కాదని రాష్ట్రం ఈ ప్రార్ధనలు వలన సశ్యామలంగా ఉంటుందని తెలిపారు. కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోజేష్ కుమార్ చివరి ప్రార్ధనతో కార్యక్రమం ముగించారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎస్. ప్రభాకర్ రాష్ట్ర సెక్రెటరీ డి.చార్లెస్ రాష్ట్ర కోశాధికారి శ్రీఫణి కౌన్సిల్ కాకినాడ జిల్లా నాయకులు కె.జార్జి బాబు,అకాను యేసుదాసు, పి.సాల్మన్ రాజు, బి.యేసుదాసు, సురేష్ జాన్సన్,జీ.ప్రేమనందం, ఎబినేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంప్



కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త : డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ , తిలక్ వీధి నందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు ప్రిన్సిపల్ జి వి వి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ఈరోజు మా పాఠశాల ఆవరణలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్లచే విద్యార్థిని విద్యార్థులకు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా విద్యార్థులకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందించారని అలాగే నయన ఐ కేర్ వారు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను సమకూర్చాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలలో సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వారికి అవగాహన కల్పించి వారి మానసిక ఉల్లాసానికి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు.

# నేషనల్ డాక్టర్స్ డే




నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ జిల్లా కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ....మీడియా మిత్రులకు డాక్టర్లకు , శుభాకాంక్షలు తెలియజేశారు.... ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ వృత్తి అనేది ఒక సామాజిక సేవా బాధ్యతగా ఉండాలని , ప్రతి ఒక్క వైద్యులు రోగికి ఒక పవిత్రమైన నమ్మకంగా ఉంటూ , వారిలో మనోధైర్యాన్ని నింపి , రోగి యొక్క మానసిక ఉల్లాసానికి దోహదపడాలని కోరారు. అలాగే ప్రతి వైద్యునికి రోగి చెప్పే ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించి సంయమనంతో ఉంటూ వారి వారిలో మనోధైర్యాన్ని నింపాలని కోరారు . అలాగే డాక్టర్స్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు

# ఘనంగా అంతర్జాతీయ డాక్టర్ దినోత్సవం



కాజులూరు( జిఎస్ బి వార్త) జులై 1 : అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ ఒ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి ఎం పి అసోసియేషన్) కాజులూరు మండల యూనిట్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గొల్లపాలెం వైద్యాధికారిణి డాక్టర్. సి. వి. ఎల్. శ్రేయ, డాక్టర్. ఎన్. సౌజన్య గార్ల ను ఘనంగా సన్మానించారు ఈ సందర్బంగా అంకిత భావం తో రోగుల కు వైద్యులు అందిస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో కాజులూరు మండల కన్వీనర్ జె వి వి సూర్యనారాయణమూర్తి కో కన్వీనర్ వినాయక కుమార్ పి యల్ శ్రీనుబాబు సల్మాన్ రాజు పి సురేష్ ఎమ్. పి. హెచ్. ఇ. ఓ. శ్రీ.సి.హెచ్. సూర్యారావు ఆరోగ్యసిబ్బంది శ్రీమతి లోవలక్ష్మి, శ్రీమతి ధనలక్ష్మి శ్రీమతి పాపకుమారి శ్రీమతి ఉమా కుమారి శ్రావణి తదితరులు పాల్గొన్నారు

# స్ట్రీట్ లైట్ కార్మికునికి నాయకుల పరామర్శ

సామర్లకోట, జూలై 1, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపాలిటీలో స్ట్రీట్ లైట్ వర్కర్ గా పనిచేస్తున్న కాపవరపు నూకరాజు ను తెదేపా పట్టణ అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ కనకారావు తదితరులు పరామర్శించారు. సాయి నగర్‌లో వీధిలైట్లు మరమ్మతులు నిర్వహిస్తుండగా విద్యుత్ స్తంభం పై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి నూకరాజు గాయపడగా అతడు చికిత్స పొందుతున్నాడు. కాగా అతనిని బుధవారం నాయకులు శ్రీకాంత్, కమిషనర్ కనకారావు తదితరులు పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కాగా నూకరాజు త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకొని తిరిగి విధుల్లో చేరాలని వారు ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రజల సేవలో విధులు నిర్వహించే కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ కు శ్రీకాంత్ సూచించారు.



# ప్రశ్నించే వారి గొంతు నొక్కేందుకే రౌడీషీట్లు

**కూటమి ప్రభుత్వంపై వైసిపి నేతల ధ్వజం**




కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త : విద్యార్థి సమస్యలపై నిరంతరం గళం వినిపిస్తున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు పొనగంటి చైతన్యపై రౌడీషీట్ తెరవడం కూటమి ప్రభుత్వ రౌడీయిజానికి పరాకాష్ట అని రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి వుంగరాల సంతోష్ తీవ్రంగా విమర్శించారు. కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు పూసల అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అణచివేత చర్యలకు పరాకాష్ట అమరావతి రాజధాని ప్రాంతంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని స్థానిక రైతులు కోరడంతో, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 'రాజధాని రైతుల పరిరక్షణ కమిటీ' నాయకులు పెనుమాక గ్రామాన్ని సందర్శించారని సంతోష్ గుర్తు చేశారు. ఆ సమయంలో అక్కడి టీడీపీ నాయకులు విచక్షణారహితంగా దాడులకు తెగబడినా వారిపై చర్యలు తీసుకోకుండా, బాధితుల తరపున వెళ్లిన గుంటూరు వాస్తవ్యుడు, విద్యార్థి నేత పొనగంటి చైతన్యపై రౌడీషీట్ తెరవడం కూటమి ప్రభుత్వ దుర్బుద్ధికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం పోలీసు వ్యవస్థ శాంతిభద్రతలను గాలికి వదిలేసి, కేవలం ప్రతిపక్షాలను అణచివేసేందుకే పనిచేస్తోందని ఆరోపించారు. విద్యార్థి లోకాన్ని, యువతను భయభ్రాంతులకు గురిచేయడానికే ఈ కుట్రలని, ఎంత అణచివేస్తే అంత కసిగా పోరాడటం వైసిపి శ్రేణుల నైజమని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి అవివేక చర్య జిల్లా సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గన్నవరపు రాజేష్ మాట్లాడుతూఇలాంటి దుశ్చర్యల ద్వారా విద్యార్థి నాయకులను అడ్డుకోవాలని చూడటం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అవివేక చర్య అని అభివర్ణించారు. ఎన్ని కేసులు పెట్టినా, రౌడీషీట్లు తెరిచినా కూటమి ప్రభుత్వ చేతకానితనాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రపంచానికి చాటిచెబుతామని హెచ్చరించారు. కాకినాడ రూరల్ మండలం విద్యార్థి విభాగం అధ్యక్షుడు మామిడాల గౌతమ్ మాట్లాడుతూ పొనగంటి చైతన్యపై పెట్టిన రౌడీషీట్‌ను ప్రభుత్వం తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళల లకు ప్రతినెలా ఇంటి ముంగిటకే పింఛన్

**ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు**



ముమ్మిడివరం జులై 01 ( జియస్ బి వార్త) ముమ్మిడివరం మండలం అనాతవరం లో ఈరోజు నిర్వహించిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ మొత్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– " ముఖ్యమంత్రి పెన్షన్‌ను ఒక పథకంగా కాదు, పేదల జీవితానికి భరోసాగా రూపకల్పన చేశారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళల లకు ప్రతినెలా ఇంటి ముంగిటకే పింఛన్ అందించడం కూటమి ప్రభుత్వ సంకల్పం. పేదల గౌరవాన్ని కాపాడటమే మా ప్రభుత్వ లక్ష్యం. ఒక్క లబ్ధిదారుడూ వెనుకబడకుండా, అర్హులందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తోంది" అని స్పష్టం చేశారు. పెన్షన్ భరోసా ద్వారా పేదల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడమే తమ పాలన ఉద్దేశమని పేర్కొంటూ, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ గుత్తుల సాయి,చెల్లి వివేకానంద, గోలకోటి దొరబాబు, చెల్లి అశోక్,తాడి నరసింహారావు, ఎంపిడివో దీక్షితులు, వెంట్రు సుధీర్ ,కూరసాల శివబాబు, చప్పిడి వరప్రసాద్, మిమ్మితి చిరంజీవి, శీలం వెంకటేశ్వరరావు, వాసంశెట్టి పట్టాభిరామయ్య, నక్క సతీష్, అందె శ్రీను,వలవల శ్రీను కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# ఈఏపీసెట్-2026 ఫలితాలు విడుదల .



కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త : ఏపీ ఈ ఏపీ సెట్ ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. జేఎన్టీయూకే వీసీ,ఈ ఏపీ సెట్ ఛైర్మన్ ప్రొ. సియేస్ఆర్కే ప్రసాద్, కన్వీనర్ మోహనరావు కాకినాడ జేఎన్టీయూకే ప్రాంగణంలో విడుదల చేశారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలకు మొత్తం ,2,58,545మంది పరీక్ష వ్రాయగా 1,82,317(70.52%)మంది ఇంజినీరింగ్. అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాలకు అర్హత సాధించారు.అగ్రికల్చర్, ఫార్మసీ కి,70,929మంది పరీక్ష వ్రాశారు.వీరిలో 63,546(89.59%) అర్హత సాధించారు. ఇంజినీరింగ్ లో 2,58,545 మంది వ్రాయగా 1,82,317(70.52%) అభ్యర్థులు అర్హత సాధించారు. బాలురు 1,00,844(69.63%),బాలికలు 81,473(71.65%),అగ్రికల్చర్లో బాలురు 14,707(90.22%),బాలికలు 48,839(89.40%)విజయం సాధించారు. తాడేపల్లికి చెందిన జొన్నల రోషన్ మణిదీప్ రెడ్డి మొదటి ర్యాంక్,శ్రీకాకుళం జిల్లా పొందూరు విద్యార్థిని కోరుకొండ శ్రావ్య ద్వితీయ, పల్నాడు జిల్లా బెల్లంకొండ విద్యార్థిని వెన్న ప్రవీణ్ కుమార్ రెడ్డి తృతీయ ర్యాంక్ సాధించారు. మొదటి పది ర్యాంకింగులతో బాలురు హవా కొనసాగగా. ఇద్దరు బాలికలు వున్నారు. ఈఏపీసెట్ ఫలితాల్లో అనకాపల్లి జిల్లా ప్రథమ స్థానంలో ఆఖరు స్థానంలో వైఎస్సార్ కడప జిల్లా నిలిచిందని ఏపీఈఏపీసెట్ –2026 చైర్మన్,వీసీ ప్రసాద్ తెలిపారు.

# కోరుకొండ లో వైద్యుల దినోత్సవం..



కోరుకొండ జూలై 1 (జి.ఎస్.బి వార్త) : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం ఆధ్వర్యంలో కోరుకొండ పీహెచ్సీ నందు మండల అధ్యక్షులు కుంచె వినోద్ అధ్యక్షతన జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం(డాక్టర్స్ డే) సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ డి ప్రజ్ఞ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడుతూ వైద్య రంగంలో ఎనలేని సేవలందించిన డాక్టర్ బీసీ రాయ్ జయంతి, వర్ధంతి జులై 1వతేదీ కావడంతో ఈ రోజు దేశమంతా ఆయన జ్ఞాపకార్థం డాక్టర్స్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సూరిశెట్టి భాస్కర్,సహాయ కార్యదర్శి తగరంపూడి వెంకటేశ్వరరావు, విశ్వాస్,అమరశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన - దాట్ల సుబ్బరాజు

**173మంది లబ్ధిదారులకు రూ 1.35 కోట్లరూపాయల చెక్కుల పంపిణీ**

ఐ. పోలవరం జులై 01 (జియస్ బి వార్త) ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) తెలిపారు. మురమళ్ళలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 173మంది లబ్ధిదారులకు రూ 1.35 కోట్ల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, ప్రజలు అనారోగ్యం లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు కష్టకాలంలో భరోసాగా నిలుస్తోందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ముమ్మిడివరం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1130 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.7.50 కోట్లు రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి మండల టీడీపీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు రాజు చెల్లి అశోక్ పలువురు నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హే రామ్ సేవ్ ఆంధ్ర

(1వ పేజీ తరువాయి) కనిపిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చుపెట్టి, మత విద్వేషాలను రెచ్చగొట్టి సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇవ్వాలా? వద్దా? అనే అంశంపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని జగన్ గుర్తుచేశారు. ఈ అంశంపై జస్టిస్ బాలకృష్ణన్ కమిటీ అధ్యయనం చేస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మతాన్ని రిజర్వేషన్లతో ముడిపెట్టడం సరికాదని అసెంబ్లీలో తీర్మానం చేశామని, అదే అంశంపై జస్టిస్ బాలకృష్ణన్ కమిటీకి కూడా అధికారికంగా తమ వెల్లడించారు. ఈ నేపథ్యంలో దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు వైఖరి ఏమిటో రాష్ట్ర ప్రజలకు స్పష్టం చేయాలని జగన్ డిమాండ్ చేశారు. "చేతనైతే ప్రజలకు మంచి చేయండి.. విద్వేషాలను మాత్రం రెచ్చగొట్టొద్దు" అంటూ చంద్రబాబుకు వైఎస్ జగన్ హితవు పలికారు. మతం మారినంత మాత్రాన పేదరికం, సామాజిక హోదా పోదని, మతానికి , రిజర్వేషన్ కి ముడి పెట్టడం సరికదన్నారు. రెండేళ్ళ క్రితం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి , విధ్యా,ఆరోగ్య పై చర్చ జరిగేదని నేడు దోపిడీ, అవినీతి, రెడ్ బుక్ పై చర్చలు జరుగుతున్నాయని అన్నారు. అమరావతి రైతులకు జరుగుతున్న అన్యాయాలపై అమరావతి రైతుల ఆహ్వానంపై సంఘీభావం తెలపడానికి వెళితే మావైసిపి మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలపై దాడి చేసి భాధితులపైనే కేసులు నమోదు చేశారని ఆరోపించారు. బీహర్ లో కాదం రాష్ట్రంలో నే జంగిల్ రాజ్ పాలన నడుస్తుందని ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ.. "హే రామ్.. సేవ్ ఆంధ్రా" అనే నినాదానికి జగన్ పిలుపునిచ్చారు.

# పునః నిర్మాణ పనులు పరిశీలించిన దేవాదాయశాఖ అధికారులు

ఐ. పోలవరం జులై 01 ( జియస్ బి వార్త)మురమళ్ల: నిత్య కల్యాణం పచ్చుతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ పనులను బుధవారం దేవాదాయశాఖ అధికారులు పరిశీలించారు. డీ.ఈ ఉదయ్ కుమార్, డిప్యూటీ స్థపతి సతీష్, ఏ ఈ ఫనీంద్ర ఆలయ చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ శ్రీ వి. సత్యనారాయణ, అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ తో కలిసి ప్రస్తుతం జరుగుతున్న పనులు పరిశీలించారు. బేస్ మెంట్ లేవిల్ వరకు జరిగిన పనులు పరిశీలించారు. భారి శిలలు ఆలయానికి చేరుతున్నాయి. పలు సూచనలు అందించారు. తదుపరి పనులకు మార్కింగ్ చేశారు. స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు వారి పర్యవేక్షణలో నిర్మాణ పనులు వేగవంతం జరుగుతున్నాయి. దైవ కార్యానికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. దాతల సౌకర్యార్థం విరాళాలు ఆన్లైన్ సౌకర్యం కల్పించడం జరిగిందని అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు.



RNI AP BIL/14872/2024
వార్త
02-07-2026

# అంగుళూరులో యథేచ్ఛగా కోడిపందాలు

**అధికారులు రారనే ధీమాతో బహిరంగ నిర్వహణ**

**చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**



దేవీపట్నంజూలై 1 జి ఎస్ బి వార్త : రంపచోడవరం జిల్లా దేవీపట్నం మండలం కొత్త అంగులూరు గ్రామంలోని రామాలయం సమీపంలోని ఖాళీ స్థలంలో యథేచ్ఛగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కోడిపందాలకు పురుషోత్తపట్నం, పోలవరం, దేవీపట్నం, కొత్తగొందూరు, రామచంద్రపురం తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నిర్వాహకులు, పందెం రాయుళ్లు వస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాంతం మారుమూలలో ఉండటంతో అధికారులు తనిఖీలకు వచ్చే అవకాశం లేదనే ధీమాతో నిర్వాహకులు బహిరంగంగానే కోడిపందాలు నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా "అధికారులు ఎవరూ రారు... రండి" అంటూ పిలుపునిస్తూ పందాలు నిర్వహిస్తున్నారని కూడా ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, "బెల్ట్ షాప్ నాగు"గా పిలువబడే వ్యక్తి ఆధ్వర్యంలో ఈ కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించి విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నా

# జనసేన శ్రేణులతో సమావేశమైన ఏలూరు పార్లమెంట్ అబ్జర్వర్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల..



కోరుకొండ జూలై 1 (జి.ఎస్.బి వార్త) : రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం పోలవరం జనసైనికులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం జనసైనికులు జననీరాజనాలతో అఖండ స్వాగతం పలికారు. జై పవన్ కళ్యాణ్, జై జనసేన, జై బత్తుల నినాదాలతో హోరెత్తిన ర్యాలీ..భారీ బైక్ ర్యాలీ, కార్ ర్యాలీతో డీజే లతో, జన సైనికుల కేరింతలతో "బత్తుల"కు అఖండ స్వాగతం .అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ బలరాముడు అంటేనే జనప్రభంజనం, ఆయన ఎక్కడ ఉంటే అక్కడ జన ప్రభంజనమే ఉత్సాహభరితంగా సాగిన ర్యాలీ, అనంతరం వేదిక వద్దకు చేరుకోగానే "బత్తుల" ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు. జనసేన పార్టీ నిర్మాణ సారుదుల సమాచార సేకరణ కమిటీ ఏలూరు పార్లమెంట్ అబ్జర్వర్ గా నియమితులైన రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు ఈరోజు పోలవరం నియోజకవర్గం, దండమూడి కళ్యాణ మండపం, నరసన్న పాలెం లో జనసేన పార్టీ నిర్మాణ సారదుల సమాచార సేకరణ కమిటీ కార్యక్రమంలో అబ్జర్వర్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల తో పాటు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, విజయవాడ ~జ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కరాటం సాయి ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ. మన అధినేత, ప్రియతమ నాయకులు పవన్ కళ్యాణ్ తన విలాసవంతమైన జీవితాన్ని , ఎవరికీ లేనటువంటి స్టార్డమ్ ని వదలి సమాజానికి ఏదో చేయాలని తపన, పవిత్ర ఆశయంతో ముందుకు సాగుతున్నారని, ఆయన నిత్యం ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిర్మిస్తున్నారని అలాంటి నాయకుడు దొరకడం మన అదృష్టమని, కచ్చితంగా జనసేన పార్టీ అనేది ఏదో రోజు భారతదేశమంతటా గర్వించే స్థాయిలో విస్తరిస్తుందని మనం కూడా ఆయన అడుగుజాడల్లో క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు మరింత కృషి చేయాలని, అలానే ఆయన ఆదేశించినట్టుగా క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారు, కష్టపడుతున్న వారు జిల్లా స్థాయి (పార్లమెంట్), నియోజవర్గ కమిటీ, మండల కమిటీ, గ్రామ కమిటీలలో అలానే వివిధ విభాగాల్లో పదవులు తీసుకోవాలని (కమిటీలో పనిచేయాలని) ఆసక్తి ఉన్నవారు ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల వారు ఏలూరు, కొప్పులు వెలమ కళ్యాణ మండపం నందు మీ అప్లికేషన్ నేరుగా అందజేయాలని పిలుపునిచ్చారు. మీ దరఖాస్తులను పరిశీలించి ఐటి టీం వారు కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని అనంతరం కేంద్ర అధిష్టానం ఈ అప్లికేషన్ పరిశీలించి సరైన వారికి తగిన రీతులు గుర్తింపు వచ్చేలా శ్రీ పవన్ కళ్యాణ్ అన్ని చర్యలు తీసుకుంటున్నారని ,దీనికి అందరూ పూర్తి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పోలవరం మీూ చిర్రి బాలరాజుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ జనసేన నేతలు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఫార్మసీలో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించిన కర్రి సత్యనారాయణ

కాకినాడ రూరల్, జూలై 1 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కర్రి వెంకట్రాజు తనయుడు కర్రి సత్యనారాయణ అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సులో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించి గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచారు. సత్యనారాయణ సాధించిన ఈ విశిష్ట విజయంపై గ్రామస్థులు, స్నేహితులు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన సత్యనారాయణను పలువురు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కర్రి వెంకట్రాజు కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తమ కుమారుడి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ముసురు మిల్లి ప్రాజెక్టు కాలువ కు తక్షణమే పూడిక తీయాలి

**దేవారం,శరభ వరం గ్రామపంచాయతీల రైతులకు సాగునీరు అందించాలి.**

**70 లక్షలు కాలువ పూడిక తీతకు మంజూరు చేసిన పూడిక తీత పూర్తికాలేదు.**



రంపచోడవరం జూలై 1జి ఎస్ బి వార్త : పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం, జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో ఉన్న ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ క్యాంప్ ఆఫీస్ నందు ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి కలిసి ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు వినతి పత్రాలు అందజేశామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతులు మేలుకొరకు ముసురు మిల్లి ప్రాజెక్టు కాలువ పూడికతీతకు 70 లక్షలు మంజూరు చేశారు.కానీ ముసురుమిల్లి ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు దేవారం,శరభ వరం గ్రామపంచాయతీల రైతులకు సాగునీరు ఇవ్వకూడదని లక్ష్యంతో దేవారం గ్రామపంచాయతీ సరిహద్దులో జరుగుతున్న పనులను నిలిపివేసి మిషన్ వెనక్కి తీసుకెళ్లిపోయారు.తొలకరి ప్రారంభమైంది వ్యవసాయ పనులు మొదలు పెట్టారు కావున తక్షణమే మరల పూడిక తీత పనులు ప్రారంభించి దేవారం శరభవరం గ్రామపంచాయతీల రైతులకు సాగునీరు అందించాలని,చెరువులకు కొత్త స్లూయిజ్లు తూములు కలవర్టు తక్షణమే నిర్మించాలని,శిథిల వ్యవస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోనూ తొలగించి కొత్త అంగన్వాడి బిల్డింగులు మంజూరు చేయాలని,దేవారం గ్రామంలో శిధిల వ్యవస్థలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను తొలగించి కొత్త హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగును నిర్మించాలని,దేవారం గ్రామంలో ఉన్న 250 కుటుంబాల ప్రజలకు ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉండడం లేదు.కావున తక్షణమే బిఎస్ఎన్ఎల్ టవర్ మంజూరు చేయాలని,ఏజెన్సీ మారుమూల గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేయాలని,ఇందుకూరు గ్రామంలో విద్యుత్తు సబ్ స్టేషన్ తక్షణమే ఏర్పాటు చేసి విద్యుత్ కొరత నుండి విముక్తి కల్పించాలని,దేవారం గ్రామానికి వచ్చే బస్సు టైమింగ్స్ ఉదయం 8:30 గంటలకు సాయంత్రం ఐదు గంటలకు మార్పు చేయాలని, ఇందుకూరుపేట,కొండ మొదలు,దేవీపట్నం ప్రభుత్వ హాస్పిటల్స్ కు అంబులెన్సులు తక్షణమే మంజూరు చేయాలని,చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెనుకిలపాడు గ్రామంలో సత్యసాయి మంచి నీటి ట్యాంకు నిర్మించి మంచినీళ్లు అందించాలని మరియు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని దండంగి,గంగంపాలెం,మూలపాడు,తోయ్యేరు గ్రామాలకు మంచి నీళు తక్షణమే అందించాలని, ఇందుకూరుపేట ప్రభుత్వ పశువుల హాస్పిటల్ కు డాక్టర్ నిర్మించాలనిఓరంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని మరియు ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని,దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల కు అనుబంధంగా హాస్టల్ బిల్డింగు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని,పెద్ద భీంపల్లి 2 ఆర్ అండ్ ఆర్ కాలనీ పినికిలపాడు గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని,ఆదివాసీ రైతులకు సోలార్ ఫెన్సింగ్ 90 శాతం సబ్సిడీ ద్వారా మంజూరు చేయాలనిఆశ్రమ పాఠశాలలకు సోలార్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని మరియు ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని,ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని,ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని,ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని,ఆదివాసీ ప్రజలకు సింగిల్ విండో విధానం అమలు చేయాలని మరియు పోలవరం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని మొదలైన సమస్యలపై వినతి పత్రాలు అందజేశామన్నారు.ఈ పై సమస్యలపై ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,అరగాటి వీరభద్రారెడ్డి,కుంజం భద్రం దొర,మురళీకృష్ణ,రామకృష్ణ మొదలైన వారు పాల్గొన్నారు.

# అన్నమ్మఘాటి చెరువు పార్కుకు సరికొత్త హంగులు

**నగర పార్కుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ: ఎమ్మెల్యే కొండబాబు**



కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త కాకినాడ నగరంలోని పార్కులను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. ఇందులో భాగంగా జగన్నాథపురంలోని అన్నమ్మఘాటి చెరువు పార్కును కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించి అభివృద్ధి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.. బుధవారం ఉదయం కాకినాడ జగన్నాథపురంలోని అన్నమ్మఘాటి చెరువు పార్కును కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కార్పొరేషన్ అధికారులతో కలిసి సందర్శించి ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని సంత చెరువు, బోటు క్లబ్ పార్కు, గాంధీనగర్ పార్కులతో పాటు ఇతర పార్కులను కూడా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అన్నమ్మఘాటి చెరువు పార్కులో నాణ్యమైన వాకింగ్ ట్రాక్, మెరుగైన విద్యుత్ దీపాల ఏర్పాటు, ఆకర్షణీయమైన ముఖద్వారం నిర్మాణం వంటి పనులు చేపట్టి ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో టీపీఆర్వో శైలజ, ఈఈ సర్వరాజు, 24వ డివిజన్ టీడీపీ ఇన్చార్జి పాలిక నాని, జనసేన ఇన్చార్జి బోడపాటి మరియా, దుర్గ, చెరుకూరి శ్రీనివాసరావు, మినీ గూడ్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడు వెలుగుబంటి వెంకటరమణ, ప్రతిభ భారతి, పిల్లి శివకుమార్, ఆవుపాటి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి




సామర్లకోట, జూలై 1, జి ఎస్ బి వార్త : పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 10వ తేదీన పెద్దాపురం మహారాణి కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. సామర్లకోట మండలం అచ్చంపేట తన నివాస కార్యాలయంలో బుధవారం సాయంత్రం జాబ్ మేళా క్యాలెండర్ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో సుమారు 1,500 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. సాఫ్ట్వేర్, ఫార్మా, ఎలక్ట్రికల్, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయని చెప్పారు. పదో తరగతి నుంచి పీజీ వరకు అర్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని, ఎంపికైన వారికి నెలకు రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. జాబ్ మేళా విజయవంతం కోసం టీడీపీ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు, వికాస సిబ్బంది సహకరిస్తున్నారని తెలిపారు. యువత తమ బయోడేటాతో పెద్దాపురంలోని సుధా కాలనీలో ఉన్న తెదేపా క్యాంపు కార్యాలయంలో జూలై 2 నుంచి 7వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవచ్చని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. మరిన్ని వివరాలకు 9701836008, 9494550866 నంబర్లను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మెగా జాబ్ మేళాకు చెందిన క్యాలెండర్ లను ఎమ్మెల్యే చినరాజప్ప తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చారావు, వికాస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్య సేవలు ఆపి ఆశా వర్కర్లతో బిఎల్ఓ డ్యూటీలు చేయించడం తగదు : సిఐటియు




కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త : ఆశా వర్కర్లతో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం మానిపించి, వారిపై బిఎల్ఓ (దీూ) డ్యూటీలు చేయాలంటూ అధికారులు, రాజకీయ నాయకులు ఒత్తిడి చేయడం తగదని సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాయుడు నాగలక్ష్మి, చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. చిన్న పిల్లలకు వారం వారం వేసే వ్యాధి నిరోధక టీకాల వంటి అత్యవసర సేవలను సైతం నిలుపుదల చేయించి, వారిచేత బిఎల్ఓ డ్యూటీలు చేయించాలని చూడటం సరికాదన్నారు. బిఎల్ఓ డ్యూటీల కోసం ప్రత్యేక సిబ్బందిని వినియోగించుకోకుండా, ఇలా ఆరోగ్య సేవలకు ఆటంకం కలిగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. సమాజంలో ఎంతోమంది నిరుద్యోగులు ఖాళీగా ఉన్నారని, అదనపు పనుల కోసం వారికి ఎంతోకొంత పారితోషికం ఇచ్చి ఆ పనుల్లో నియమించుకుంటే నిరుద్యోగులకు మేలు జరుగుతుందని హితవు పలికారు. అధికారులు, రాజకీయ నాయకులు ఆశా వర్కర్లపై ఒత్తిడి తీసుకురావడం ఆపి, వారు ప్రజలకు నిరంతర ఆరోగ్య పరిరక్షణ సేవలు అందించేలా సహకరించాలని కోరారు.

# మహిళ భద్రతపై అవగాహన సదస్సు





అమలాపురం జూలై 1( జి.ఎస్. బి వార్త) : డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలాపురం మహిళా పోలీస్ స్టేషన్ ~నూ అయిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ షేక్ షాబాజ్ అహ్మద్ అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ~ూచీ మహిళా కళాశాల ఆవరణలో మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువతకు జరిగే ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న వేధింపులు, ఫేక్ కాల్స్, ~ూ మోసాలు, QR కోడ్ స్కామ్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

సైబర్ నేరాలు అపరిచిత వ్యక్తులతో బ్యాంక్ వివరాలు, ~ూలు, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు, మోర్ఫింగ్ ఫోటోలు, బ్లాక్ మెయిలింగ్ వంటి నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మొబైల్ ఫోన్లలో బలమైన పాస్వర్డు మరియు టు ఫ్యాక్టర్ అథెంటికేషన్ వినియోగించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్లైన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళల భద్రత మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న శక్తి యాప్ ను ప్రతి మహిళ మొబైల్లో డౌన్లోడ్ చేసుకోవాలని అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్లోని ఎస్ ఓ ఎస్ సదుపాయం ద్వారా వెంటనే పోలీస్ సహాయం పొందవచ్చని వివరించారు. మహిళల భద్రత కోసం 181 హెల్ప్లైన్ మరియు అత్యవసర సేవల కోసం 112 ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం టౌన్ సిఐ పి. వీరబాబు మరియు ~ూచీ కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మి పాల్గొన్నారులి.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## అఖిల్ 'లెనిన్'.. ఈ ప్లాన్ రిస్క్ అవుతుందా? కలిసొస్తుందా?




అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన లెనిన్ సినిమా ట్రైలర్ విడుదలైన తర్వాత సోషల్ మీడియాలో భారీ చర్చ మొదలైంది. చాలా కాలంగా సరైన విజయాన్ని ఎదురుచూస్తున్న అఖిల్ కు సినిమా కీలకంగా మారడంతో ట్రైలర్ పై అందరి దృష్టి పడింది. అయితే ట్రైలర్ కు వస్తున్న రెస్పాన్స్ లో ఆసక్తికరమైన అంశం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అదే.. సినిమా కథను ట్రైలర్ లోనే ఎక్కువగా చూపించారా? అనే చర్చ. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన ఆ సినిమా రాయలసీమ పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో సాగే యాక్షన్ డ్రామాగా కనిపిస్తోంది. ట్రైలర్ లో అఖిల్ ను గతంలో కనిపించని రా అండ్ రస్టిక్ లుక్ లో చూపించారు. స్థానిక యాస, మాస్ యాక్షన్, ఎమోషనల్ సీన్స్, తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ కు బలం చేకూర్చాయి. దీంతో సినిమా కమర్షియల్ గా మంచి స్థాయిలో ఉండొచ్చనే అభిప్రాయం ప్రేక్షకుల్లో ఏర్పడింది. చాశ్రీంశీ =ముం – బ్రేక్‌ఫాస్ట్ తింటూ... పాములంటే భయం లేదు! అయితే ట్రైలర్ ను మరో యాంగిల్ లో చూసేవాళ్లు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కథలో కీలక జర్నీ దాదాపు మొత్తం ట్రైలర్ లోనే చూపించారని వారు అంటున్నారు. హీరో సాధారణ వ్యక్తిగా కనిపించడం, అతని జీవితంలో విషాదం, ఆ తర్వాత రివెంజ్ కోసం చేసే పోరాటం, చివరికి మెయిన్ విలన్ తో తలపడే స్థాయి వరకు కథ ఎలా సాగుతుందో ట్రైలర్ చూస్తేనే అర్థమవుతోందని అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా ట్రైలర్ అంటే ఆసక్తి పెంచాలి కానీ కథ మొత్తాన్ని చెప్పకూడదని చాలామంది భావిస్తారు. ముఖ్యంగా థ్రిల్లింగ్ మూమెంట్స్, ట్విస్టులను దాచిపెడితేనే ప్రేక్షకుడు థియేటర్ కు వెళ్లినప్పుడు కొత్త అనుభూతి పొందుతాడని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో లెనిన్ ట్రైలర్ మాత్రం ఆ సస్పెన్స్‌కు పెద్దగా అవకాశం ఇవ్వలేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దీనిని మేకర్స్ ప్లాన్ దా తీసుకుని ఉండొచ్చనే అభిప్రాయమూ ఉంది. ఇటీవల ఆడియన్స్ స్టార్ హీరోలు చూసి థియేటర్లకు రావడం లేదు. కథలో బలం ఉందనే నమ్మకం కలిగితేనే వెళ్లాలని నిర్ణయించుకుంటున్నారు. అందుకే కథలోని ఎమోషన్ ను ముందుగానే చూపించి ప్రేక్షకుల్లో విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ట్రైలర్‌ను కట్ చేసి ఉండొచ్చని కొందరు చెబుతున్నారు. అయితే ఇలాంటి ప్రయత్నం సక్సెస్ కావాలంటే సినిమా ఎగ్జిక్యూషన్ చాలా బలంగా ఉండాలి. ట్రైలర్ లో కనిపించిన సీన్స్ కంటే థియేటర్ లో మరింత ఎఫెక్టివ్ ట్రీట్మెంట్, ఎమోషన్స్, యాక్షన్ ఎలివేషన్స్ ఉంటేనే ప్లాన్ వర్కౌట్ అవుతుంది. లేదంటే ప్రేక్షకుడు ముందే కథ అర్థమైపోయిందనే భావనతో కొంత నిరాశ చెందే అవకాశమూ ఉంటుంది. ఏదేమైనా ఇప్పుడు లెనిన్ ట్రైలర్ సినిమా గురించి అందరూ మాట్లాడుకునేలా చేసింది. కానీ ట్రైలర్ లోనే కథను ఎక్కువగా చూపించడం రిస్క్ గా మారుతుందా? లేక ప్రేక్షకుల్లో నమ్మకం పెంచి మూవీకి ప్లస్ అవుతుందా? అన్న ప్రశ్నకు ఆన్సర్ మాత్రం జూలై 10న మూవీ రిలీజ్ తర్వాతే తెలుస్తుంది.




## ప్రభాస్ సపోర్ట్ ను ఆల్ఫా క్యాష్ చేసుకుంటుందా?







డార్లింగ్ ప్రభాస్ మరోసారి తన ప్రత్యేకమైన స్వభావాన్ని చాటుకున్నారు. తన సినిమాల ప్రచారానికే పరిమితం కాకుండా, ఇండస్ట్రీలోని ఇతర నటీనటుల సినిమాలకు కూడా బహిరంగంగా మద్దతు తెలపడం ఆయనకు కొత్త కాదు. తాజాగా ఆలియా భట్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఆల్ఫా ట్రైలర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేయడంతో ప్రభాస్ పోస్ట్ ఒక్కసారిగా సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మామూలుగా చూస్తే ప్రభాస్ చేసిన పోస్ట్ ఒక కో యాక్టర్ గా తెలిపిన విష్ మాత్రమే. కానీ ఈ పోస్ట్ చేసిన టైమ్ కారణంగా దీనికి మరో అర్థం కూడా వెతకడం ప్రారంభించారు నెటిజన్లు. గత కొంతకాలంగా కల్కి 2898ూణ సీక్వెల్‌లో ఆలియా భట్ కనిపించబోతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆమె ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొన్నట్లు సోషల్ మీడియాలో పలు కథనాలు వినిపిస్తున్నప్పటికీ, మేకర్స్ నుంచి మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. అలాంటి టైమ్ లో ప్రభాస్ చేసిన ఈ పోస్ట్ ఆ రూమర్స్‌కు మరింత ఊతమిచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె ప్రభాస్ కు థ్యాంక్స్ చెప్తూ ఇచ్చిన రిప్లై సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఇద్దరూ త్వరలో ఒకే ప్రాజెక్ట్‌లో కనిపించబోతున్నారనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. అయితే ఇవన్నీ ప్రస్తుతం అభిమానుల అంచనాలు, సోషల్ మీడియా చర్చల వరకే పరిమితమని, అధికారిక ప్రకటన వచ్చే వరకు వాటిని కచ్చితమని చెప్పలేమని గమనించాలి. ఇదిలా ఉంటే ఫ్యాన్స్ మాత్రం ప్రభాస్ ను డార్లింగ్ అనే పేరుకు తగ్గట్టుగా ఎలా వ్యవహరిస్తారో ఈ సంఘటనతో మరోసారి స్పష్టమైందని అంటున్నారు. స్టార్ హీరోగా తనకంటూ భారీ మార్కెట్ ఉన్నప్పటికీ, ఇతర హీరోలు, హీరోయిన్లు లేదా కొత్త సినిమాలకు బహిరంగంగా మద్దతు ఇవ్వడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఇలాంటి చర్యలు ఇండస్ట్రీలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంచడమే కాకుండా, అభిమానుల్లో కూడా సానుకూల స్పందనను తీసుకువస్తున్నాయి. ఇక ఆల్ఫా విషయానికి వస్తే, ఇప్పటికే ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ లభించింది. దానికి తోడు ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ నుంచి వచ్చిన సోషల్ మీడియా సపోర్ట్ సినిమాపై మరింత బజ్ ను పెంచింది. ఇది నేరుగా బాక్సాఫీస్ కలెక్షన్లను ప్రభావితం చేస్తుందా అనే విషయం రిలీజ్ తర్వాతే తేలనుంది. అయితే రిలీజ్‌కు ముందు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడంలో ఇలాంటి మద్దతు కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యంగా అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైన టైమ్ లో ఇలాంటి హైప్ సినిమాకు ఎక్స్‌ట్రా ప్రమోషన్ గా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరి ప్రభాస్ వల్ల సోషల్ మీడియాలో ఆల్ఫా పై పెరిగిన హైప్ ను ఆలియా బాక్సాఫీస్ సక్సెస్ గా మార్చుకోగలదా లేదా అనేది చూడాలి.

## మహేష్.. ఫ్యాన్స్ మైండ్ సెట్ మారుతుందా?




నార్మల్ గా ఒక పెద్ద హీరో ఫ్యాన్స్ తమ స్టార్ నుంచి వందల కోట్ల బడ్జెట్, భారీ ఎలివేషన్లు, అదిరిపోయే యాక్షన్ సీన్లు ఉన్న సినిమాలే కోరుకుంటారు. థియేటర్లలో క్లాప్స్ కొడుతూ ఎంజాయ్ చేయడానికి అలాంటి కమర్షియల్ హంగులే ఫ్యాన్స్ కి ఫస్ట్ ప్రెఫరెన్స్. కానీ మహేష్ బాబు లాంటి ఒక సూపర్ స్టార్ తన హోమ్ బ్యానర్ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా 'రావు బహదూర్' లాంటి ఒక చిన్న కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి అడుగులు వేశారు. చాశ్రీంశీ =ముం – బ్రేక్‌ఫాస్ట్ తింటూ... పాములంటే భయం లేదు! ఇలాంటి టైమ్ లో అసలు కమర్షియల్ మాస్ సినిమాలు చూసే ఫ్యాన్ బేస్, ఈ చిన్న సినిమాలను ఎలా ఓన్ చేసుకుంటుందనే విషయం ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. ఒక స్టార్ హీరో తదుపరి ప్రాజెక్ట్ కి చాలా సమయం పడుతున్నప్పుడు లేదా లార్జర్ ద్యాన్ లైఫ్ సినిమాల కోసం ఏళ్ల తరబడి వర్క్ చేస్తున్నప్పుడు ఫ్యాన్స్ లో ఒక రకమైన సైలెన్స్ వచ్చేస్తుంది. ఆ గ్యాప్ లో తమ హీరో స్క్రీన్ పై కనిపించకపోయినా, అతని బ్రాండ్ నేమ్ తో ఒక క్రేజీ చిన్న సినిమా వస్తుందంటే ఫ్యాన్స్ లో మెల్లగా అటెన్షన్ స్టార్ట్ అవుతుంది. తమ హీరో పేరు మీద వచ్చే ప్రాజెక్ట్ కాబట్టి సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం, పబ్లిసిటీని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లడం ఫ్యాన్స్ బాధ్యతగా తీసుకుంటారు. ఇలాంటి ప్రయోగాలు జరిగినప్పుడు ఫ్యాన్స్ ఆలోచనా విధానంలో కూడా ఒక కొత్త మార్పు వస్తుంది. ఇప్పటివరకు కేవలం ఫైట్లు, రికార్డుల గురించే మాట్లాడుకునే కుర్రాళ్ళు, మెల్లగా కథల గురించి డిస్కస్ చేయడం స్టార్ట్ చేస్తారు. తమ హీరో ఒక చిన్న సినిమాను సపోర్ట్ చేస్తున్నాడంటే అందులో ఏదో ఒక స్ట్రాంగ్ పాయింట్ ఉండే ఉంటుందని నమ్ముతారు. దీనివల్ల నార్మల్ గా థియేటర్లకు రాని కంటెంట్ లవర్స్ కూడా ఈ సినిమాల వైపు అడుగులు వేస్తారు. పెద్ద హీరోల నీడ దొరకడం వల్ల చిన్న సినిమాలకు వచ్చే హైప్ మామూలుగా ఉండదు. రోజుకో కొత్త పోస్టర్, టీజర్ అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ చేసే హడావుడి వల్ల అసలు సినిమా రేంజ్ మారిపోతుంది. టాలెంట్ ఉన్నా లైమ్ లైట్ లోకి రాలేకపోతున్న యాక్టర్స్ కి, కొత్త ఆలోచనలతో వచ్చే దర్శకులకు ఈ క్రేజ్ బూస్ట్ లా మారుతుంది. వాళ్ళ కథను జనాల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ఇది చాలా హెల్ప్ అవుతుంది. ఇండస్ట్రీ పరంగా చూసుకుంటే ప్రతీ వారం బాక్సాఫీస్ రన్ అవ్వడానికి ఇలాంటి చిన్న సినిమాలు ఆడటం చాలా ముఖ్యం. పెద్ద సినిమాలు ఎప్పుడో ఏడాదికి ఒకటి రెండు వస్తాయి. మిగతా టైమ్ లో థియేటర్లు కలకలలాడాలంటే కథలు బాగుండే చిన్న సినిమాలు రెగ్యులర్ గా రావాలి. స్టార్ హీరోలే తమ బ్రాండ్ వాల్యూతో వీటికి బ్యాకప్ గా నిలిస్తే, బిజినెస్ పరంగా కూడా అందరికీ సేఫ్టీ దొరుకుతుంది. ఇక మహేష్ బాబు వేసిన ఈ అడుగు ఇప్పటికే కొందరు ఫాలో అవుతున్నారు. అలాగే మరికొందరు కూడా ట్రాక్ లోకి రావాలి. స్టార్స్ పెద్ద సినిమాలతో బిజీగా ఉన్నా, ఇలాంటి చిన్న ప్రయోగాలను ఫ్యాన్స్ కూడా ఓన్ చేసుకోవడం అలవాటు చేసుకుంటే టాలీవుడ్ లో మరిన్ని క్రేజీ కథలు వచ్చే ఛాన్స్ ఉంటుంది.

GODAVARI BHAVISHATH

VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

# IndiGo Launches 'Lite' Fare With Cabin Bag Only




India's largest airline, IndiGo, has introduced a new "Lite" fare for passengers travelling with only cabin baggage, becoming the latest carrier to unbundle services in a bid to offer lower ticket prices amid rising operating costs. History The new fare, launched on Wednesday, will be available for bookings through IndiGo's direct channels from July 1 and will apply to travel from July 15. It will be offered on both domestic and international non-stop flights, covering one-way, round-trip and multi-city journeys.

Under the IndiGo Lite fare, passengers can carry a cabin bag weighing up to 7 kg and will receive an auto-assigned seat at no additional cost. However, the fare does not include check-in baggage, allowing travellers to save around Rs 300-400 on domestic routes, with varying discounts on international sectors. The move comes as Indian airlines grapple with rising operating costs after the Iran conflict pushed up jet fuel prices, the industry's biggest expense. Carriers are also dealing with airspace restrictions and intense competition, prompting them to introduce lower-cost fare options.

Last month, Air India launched a new "Basic" economy fare for domestic flights aimed at price-conscious travellers. Unlike IndiGo, Air India's lower-priced fare excludes complimentary onboard meals, offering savings of around Rs 300-700 depending on the route. History With airfares rising sharply in recent months, both airlines are seeking to make flying more affordable by allowing passengers to pay only for the services they use.

# Chinese Company Rolls Out Hyper-Realistic Humanoid Robots for Companionship



Shenzhen: Their metallic frames covered in supple, lifelike skin, a posse of new Chinese robots meant for companionship can offer users AI-generated conversation or a hand to hold, complete with manicured nails. The company UBTech says its "U1" robot -- equipped with eye cameras, chest sensors, and listening microphones -- is the world's first full-sized, ultra-realistic humanoid designed for mass production.Touted as an antidote to loneliness, the robots are priced at 119,800 yuan ($17,600) for the most basic type and 990,000 yuan ($145,700) for an "Ultra" version with more advanced features. "Our bionic robots can accompany you for a lifetime," Michael Tam, head of UBTech's brand UWorld, said Tuesday at a launch event in the southern Chinese tech hub Shenzhen. "It will never betray you, will always be loyal to you, and will love you unconditionally."

If you pay enough, the androids' hair, face and outfits can be customised to resemble a loved one, a celebrity, or an imaginary character. Male and female U1s can speak through an artificial intelligence tool programmed by the company to offer soothing words if it detects fatigue or stress, and get to know its user over time. The product is mainly aimed at single people and those aged over 60 -- a "colossal market" in China of around 120 and 320 million respectively, according to Tam.

"These people have a great need for companionship," he said. UBTech says it has already had more than 13,300 pre-orders, with deliveries due to start in September. Niche market Robotics is a booming sector worldwide, and Chinese startups have raced ahead in recent years, helped in part by their access to the country's existing supply chains. The basic U1 can move its head, eyes and mouth, and has a battery life of up to four hours -- but it doesn't do housework or cooking, and its skills do not extend to the bedroom either.

It is not designed to offer intimate relations, at least "for now", UBTech says. But it can discuss users' daily concerns, remind them to take medication and help spot potential health problems, or even propose watching a World Cup match together. Generative AI is also being deployed elsewhere in an effort to ease loneliness, especially among elderly populations. In South Korea, cuddly ChatGPT-powered dolls are used in some care homes, while a lamp-like AI device called ElliQ offers similar companionship and safety-monitoring services. Lian Jye Su, a Singapore-based chief analyst at Omdia, told AFP that he does see "value in a companion robot, albeit in a niche market" such as elderly care or mental wellness. But "they have to pass the 'uncanny valley' test to appear physically and emotionally acceptable", with current models perhaps too off-putting to sell well, Su said, referring to the phenomenon in which interactions with artificial objects are so human-like it triggers unease.

# Anantapur: Prez Murmu Urges Students To Use Learning To Empower Underprivileged




Anantapur: President Droupadi Murmu on Wednesday said students should use their learning to empower the underprivileged. Addressing the first convocation of the Central University of Andhra Pradesh in Anantapur, the president said students have a responsibility to give back to society. "You have the responsibility to give back to society. Let your learning become a source of strength for the underprivileged," Murmu said.

The President said that our learning-oriented, resilient and innovative youth are our precious national assets. By combining their knowledge with creativity, determination and a sense of responsibility, our youth can transform challenges into opportunities and contribute to building a more inclusive and prosperous India. India is moving confidently towards becoming a developed nation by 2047. This vision of Viksit Bharat can be realised only through the energy, talent and commitment of our youth, she said. According to the president, a convocation marks a defining moment and the culmination of years of perseverance and hard work. She expressed confidence that the Central University of Andhra Pradesh would emerge as a centre of excellence.

# India's June Crude Oil Imports Hit Record High



India imported 4.93 million barrels per day (bpd) of crude oil in June, the highest volume for the month on record, despite geopolitical tensions in West Asia, according to data and analysis from energy intelligence firm Kpler.Russian crude imports rose to around 2.6 million bpd during the month, reinforcing Russia's position as India's largest oil supplier, Kpler analyst Sumit Ritolia said. GeographicReference Russian supplies made up for more than half of the country's overall imports in June, up from 36.5 per cent in May when it had imported 2.13 million bpd from Moscow, according to Kpler data.

Russia has been India's largest crude supplier since 2022-23, as Indian refiners increased purchases of discounted Russian oil after many European buyers reduced imports following Moscow's invasion of Ukraine. The record import volumes underscore India's ability to maintain crude supplies through diversified sourcing even as conflict in West Asia raised concerns over global energy shipments and briefly pushed up oil prices.

"India's crude imports have quietly demonstrated remarkable resilience over the past 100 days. Over the past 100 days, India has arguably been one of the best-positioned major importers, successfully maintaining crude inflows through proactive diversification and procurement strategies," he said. Indian refiners have largely secured crude supplies through the first half of August, as cargoes are typically booked one to two months in advance, Ritolia said. That leaves refiners with limited immediate need for additional purchases even if geopolitical risks persist.

"India imported 4.93 million bpd of crude in June, the highest June volume on record, despite heightened geopolitical tensions in the Middle East. At the same time, Russian crude imports climbed to around 2.6 million bpd, reaffirming Russia's position as India's largest and most important crude supplier," he said. The ability to sustain record import levels while increasing purchases from Russia underscores the success of Indian refiners in diversifying supply and managing refinery economics, he added. Looking ahead, global crude supplies are expected to remain adequate, supported by higher exports from Africa, Russia and Venezuela, increased output by OPEC+ producers and the continued movement of oil through the Strait of Hormuz, he said. The recent decline in international crude prices also suggests the market is becoming less concerned about near-term supply disruptions. Ritolia said he does not expect a meaningful resumption of Iranian crude imports into India in the near term. While one or two opportunistic cargoes could arrive in July or August, refiners are already largely covered for feedstock requirements through early August. Any sustained return of Iranian crude would depend on the regulatory environment after the current sanctions waiver expires on August 21, he said.

India, the world's third-largest importer and consumer of crude oil, meets more than 88 per cent of its oil requirement through imports and has sharply increased purchases of discounted Russian crude since 2022. "Looking ahead, India's crude import position also appears comfortable. Refiners typically procure crude cargoes one to two months in advance, implying that feedstock requirements through August are largely secured. Beyond that, the global supply outlook remains supportive," Ritolia said. Rising exports from Africa, Russia, and Venezuela, together with higher OPEC+ production and continued crude flows through the Strait of Hormuz, should provide ample sourcing options. The recent decline in crude prices also suggests that the market is increasingly comfortable with supply availability (as for now at least) despite lingering geopolitical risks, he said. "Overall, India's crude import portfolio remains well diversified, well balanced, and adequately covered. Unless there is a material disruption to global physical supplies, Indian refiners are well positioned to meet crude requirements while continuing to optimise procurement economics," he added.

వార్త
02-07-2026

# జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిగా జ్యోతుల రాంబాబు బాధ్యతల స్వీకారం ....

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు ఉద్యోగులు, అధికారులు ...



కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిగా జ్యోతుల రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పి.ఆర్. ప్రభుత్వ కళాశాలలోని తన చాంబర్‌లో వేదమంత్రోచ్ఛరణల నడుమ సిబ్బంది సమక్షంలో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఇప్పటివరకు అదే కళాశాలకు ప్రిన్సిపల్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించిన రాంబాబు, ఇకపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, క్రమశిక్షణతో, విద్యార్థి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం తన తొలి ప్రాధాన్యత అని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారి హక్కులకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేకించి నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై కఠిన పర్యవేక్షణ ఉంటుందని రాంబాబు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులకు మించి అధిక మొత్తాలను వసూలు చేయడం, విద్యార్థులను బలవంతంగా హాస్టళ్లలో చేర్పించడం, కళాశాలలే నిర్దేశించిన పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి తేవడం, ఇతర అనధికారిక వసూళ్లు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. ఇటువంటి చర్యలు నిర్ధారణ అయితే సంబంధిత కళాశాలలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. విద్య అనేది వ్యాపారం కాకూడదని, విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే విధానాలను అరికట్టడం కూడా విద్యాశాఖ బాధ్యతేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి కళాశాల ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని, అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు, విద్యాశాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, క్రమబద్ధమైన బోధన, డిజిటల్ విద్యా వనరుల వినియోగంపై దృష్టి పెడతామని చెప్పారు. అలాగే విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఫిర్యాదు వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని, అందిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గతంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించిన వి. కేశవరావు మంగళవారం పదవీ విరమణ చేయగా, ఆయన స్థానంలో జ్యోతుల రాంబాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యాశాఖ సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మరింత క్రమబద్ధంగా, పారదర్శకంగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల ప్రయోజనాలను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానన్న జ్యోతుల రాంబాబు వ్యాఖ్యలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి.

# రేపు అమలాపురం రూరల్ గ్రామాల్లో పవర్ కట్



అమలాపురం జూలై 2 ( జి ఎస్ బి వార్త) : అమలాపురం రూరల్ 33/11కేవీ కామనగరువు సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ ఫీడర్లపై చెట్లు కొమ్మలు తొలగించుట కారణంగా జూలై 2న అమలాపురం రూరల్ గ్రామాల్లో పవర్ కట్ చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాంబాబు తెలిపారు. ఏ. వేమవరం, న్యూ హెచ్బీ కాలనీ, అమలాపురం కోర్టు, వీసీహెచ్ పూడి ఫీడర్లపై చెట్లు కొమ్మలు తొలగించు నిమిత్తం కామనగరువు, భట్నవిల్లి, జనుపల్లి, నల్లమిల్ల, ఏ వేమవరం, వన్నె చింతలపూడి , సమనస, రంగాపురం, తాండవల్లి, సవరపాలెం, రెడ్డిపల్లి మొదలైన గ్రామాలకు ఉదయం 8. గంటల నుండి సాయంత్రం 2. గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు చెప్పారు. ఈ విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# అడ్డతీగలలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

అడ్డతీగల, జిఎస్ బి వార్త, జూలై 1: అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి డాక్టర్స్ డే వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో సేవలందిస్తున్న డాక్టర్లు అనూష,హర్ష,మస్తాన్,ప్రసన్న దేవి,రేష్మ సుల్తానా, ఎస్.రామలక్ష్మి నారాయణలను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ రెడ్డిని సామాజిక కార్యకర్త సత్తిబాబు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వాసు,రామకృష్ణ మాట్లాడుతూ వైద్యులు సమాజానికి ప్రాణదాతలని,ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వారి సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. వైద్యుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేయడంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్వో పితాని త్రినాధ్ పదవీ విరమణ మహోత్సవం



కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త : రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన ఎమ్మార్వో పితాని త్రినాధ్ పదవీ విరమణ మహోత్సవం కాకినాడలో అత్యంత ఘనంగా జరిగింది. గత 40 సంవత్సరాలుగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో కింది స్థాయి ఉద్యోగి నుండి ఎమ్మార్వో స్థాయి వరకు ఆయన విశేష సేవలు అందించారు.ఇంద్రపాలెంలోని పిల్లి అనంతలక్ష్మి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు, శ్రేయోభిలాషులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పితాని త్రినాధుని అభిమానులు, సహోద్యోగులు గజమాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. నా 40 ఏళ్ల సర్వీసులో లభించిన అభిమానం మరువలేనిది. పితాని త్రినాధ్ మాట్లాడుతూ.. "నా 40 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతోమంది స్నేహితులు, శ్రేయోభిలాషులు నాకు తోడుగా నిలిచారు. నా పదవీ విరమణ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసి, నాపై ఇంతటి ప్రేమాభిమానాలు చూపించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలుతెలుపుకుంటున్నాను" అనిభావోద్వేగంగావ్యాఖ్యానించారు

# ఏపీ ఈఏపీసెట్-2026లో వొమ్మంగి విద్యార్థి సంచలనం

### 108వ ర్యాంకు సాధించిన దేవారపు సురేంద్ర



కాకినాడ, జూలై 1:(జిఎస్ బి వార్త) : ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈఏపీసెట్-2026) ఫలితాల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామానికి చెందిన విద్యార్థి దేవారపు సురేంద్ర రాష్ట్ర స్థాయిలో 108వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు. బుధవారం విడుదలైన ఫలితాల్లో సురేంద్ర 82.4771 మార్కులు సాధించి రాష్ట్రవ్యాప్తంగా 108వ ర్యాంకు దక్కించుకున్నాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సురేంద్ర ఈ అత్యుత్తమ ర్యాంకు సాధించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. సురేంద్ర విజయంతో అతని తల్లిదండ్రులు దేవారపు సురేష్, సునీత, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని సురేంద్ర నిరూపించాడని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు సురేంద్రను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా వైద్యుల దినోత్సవం

పెదపూడి(జి ఎస్ బి వార్త) కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామడాడ గ్రామంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు, స్వర్గీయ డాక్టర్ బి సి రాయ్ వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ శ్రీసూర్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవం డాక్టర్స్ డే సందర్భంగా గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన ప్రజా వైద్యులు స్వర్గీయ డాక్టర్ కోనాల రామకృష్ణా రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తండ్రి బాటలో పేదలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ తమ్మిరెడ్డి,డాక్టర్ నరసింహరెడ్డి లను సత్కరించి,ఈ సందర్భంలో క్లబ్ నూతన లయనిస్టిక్ సంవత్సరంలో తొలి సేవా కార్యక్రమంగా 27 సంవత్సరాల యువకుడికి కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం అత్తిలి దుర్గా ఈశ్వర్ కు క్లబ్ తరపున,జిల్లా సభ్యుల సహకారంతో రూ. 1 లక్ష 50 వేలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది.ఈ సందర్భంగా క్లబ్ అడ్మిన్ మండ రాజారెడ్డి మాట్లాడుతూ డాక్టర్స్ డే సందర్భంగా గొల్లలమామిడాడ గ్రామంలో సుమారు 70 సంవత్సరాల క్రితం పేదలకు ఆధునిక వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో అసుపత్రిని ప్రారంభించి అద్భుత సేవలు అందించిన డాక్టర్ కోనాల రామకృష్ణారెడ్డిని స్మరించుకొని తండ్రి వారసత్వం కొనసాగిస్తూ ప్రజలకు అద్భుత వైద్యసేవలు అందిస్తున్న సోదర ద్వయం తమ్మిరెడ్డి,నరసింహారెడ్డిలు సేవలు శ్లాఘనీయం అని డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్స్ చేతుల మీదుగా ఒక నిరుపేద యువకుని కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం రూ.1లక్ష 50 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ప్రకాశ్ రావు,కోశాధికారి డి.ఆర్.కె.రెడ్డి,క్లబ్ సభ్యులు వప్పు మాయ్య,మోహనరెడ్డి,డివికృష్ణారెడ్డి,భాస్కరరెడ్డి,కేతా శ్రీనవాస్ రావు,పాల్గొన్నారు.



# వైద్యులు దైవ సమానులు

### డాక్టర్ ఎంజిలీన్, డాక్టర్ అప్రోచ్ లకు ఘన సత్కారం



కాకినాడ రూరల్/కరప (జిఎస్ బి వార్త) : ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రాణాలు కాపాడే వైద్యులు దైవ సమానులు అని ఎల్ఎంఎఫ్ శ్రీ పద్మారాం క్లబ్ అధ్యక్షుడు కాకరాపల్లి వెంకట శ్రీనివాస్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శ్రీ పద్మారాం క్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం కరప పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ వి.ఏంజలీన్, డాక్టర్.అప్రోచ్ లను పూలగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీపద్మారం క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కాకరపల్లి వెంకట శ్రీనివాస్ వైద్యులు సేవలు గుర్తు చేసస్తూ అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అనసూరి గోపాలకృష్ణ,ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ వనుం శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ కె.రాజగోపాలరావు, హెల్త్ అసిస్టెంట్లు ,ఎఎన్ ఎం.ధనలక్ష్మి, ఎంఎల్ హెచ్పి షైనీ, మౌనిక ,స్వాతి, అహల్య,కే.సత్యవేణి,ఎఎన్ఎం జ్యోత్స్న,ఆశా వర్కర్లు మేడిశెట్టి త్రిమూర్తులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలకు తప్పని కష్టాలు

## ' తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్'కు బ్రేకులు!



కాకినాడ సిటీ జూలై 1 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు కష్టాలు రెట్టింపయ్యాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం అనంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా, ఉచితంగా ఇంటికి చేర్చాల్సిన 'తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్' సేవలు కూటమి ప్రభుత్వ పాలనలో పూర్తిగా పడకేశాయి. ఉచిత ప్రయాణ సౌకర్యం లభించకపోవడంతో, నిరుపేద కుటుంబాలు పసికందులతో కలిసి ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ ట్యాక్సీలను ఆశ్రయిస్తూ అష్టకష్టాలు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏడాదికి సుమారు 3 లక్షల మేర ప్రసవాలు జరుగుతుంటాయి. అయితే, 2024లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ సేవల పర్యవేక్షణను గాలికి వదిలేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గణాంకాలను పరిశీలిస్తే సేవల క్షీణత స్పష్టంగా కనిపిస్తోంది:

2023లో: 2.16 లక్షల సేవలు (రోజుకు సగటున 600 మందికి లబ్ధి)?2024లో: 1.86 లక్షలకు పడిపోయిన సేవలు

025లో: మరింత క్షీణించి 1.71 లక్షల మందికే పరిమితం (రోజుకు సగటున 469 మందికి మాత్రమే లబ్ధి) ' పెట్రోల్ లేదు' అంటూ డ్రైవర్ల చేతులెత్తేత కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి (++ం) వంటి పెద్ద ఆస్పత్రుల్లో రోగులను డిశ్చార్జ్ చేసే సమయంలో.. తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ వాహనంలోనే వెళ్లాలని వైద్యులు రాసి ఇస్తున్నారు. కానీ, తీరా బయటకు వస్తే పరిస్థితి భిన్నంగా ఉంటోంది. "పెట్రోల్ పోయించుకోవడానికి డబ్బులు లేవు" అంటూ డ్రైవర్లు నిర్మొహమాటంగా సమాధానం చెప్తున్నారు. దీంతో చేసేదేం లేక, బాలింతల కుటుంబ సభ్యులు దూరాన్ని బట్టి రూ. 500 నుండి వేల రూపాయల వరకు అప్పులు చేసి ఆటోలు, ప్రైవేట్ వాహనాలను మాట్లాడుకోవాల్సి వస్తోంది. 'ఆరోగ్య ఆసరా'కు సైతం మంగళం?

గతంలో ప్రసవానంతరం కోలుకోవడానికి ఆరోగ్యశ్రీ ద్వారా బాలింతలకు అందించే రూ. 5,000 ఆర్థిక సాయాన్ని (ఆరోగ్య ఆసరా) కూడా ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసినట్లు (కోత విధించినట్లు) సమాచారం అందుతోంది. అటు ఉచిత ప్రయాణం కరువై, ఇటు ఆర్థిక సాయం అందక నిరుపేద తల్లులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. పర్యవేక్షణ శూన్యం

గత ప్రభుత్వంలో తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ సేవల్లో క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా, ఫిర్యాదుల కోసం 104 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారు. కానీ ప్రస్తుత పాలనలో ఆ వ్యవస్థను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, గర్భిణులు, బాలింతల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ప్రజలు, రోగుల బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నాణ్యమైన వైద్యం అందించాలనేది మా కల




అనపర్తి జులై 1( జి ఎస్ బి వార్త ) ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనేది తమకు కలగా ఉండేదని మహిళల నుండి చిన్నారుల వరకు సాధారణ వైద్యం నుండి అత్యవసర వైద్యం వరకు అందించాలని సదుద్దేశంతో రమాదేవి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి మీసాల, డైరెక్టర్ సతీష్ మీసాల విలేకరులకు తెలిపారు. నూతన ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఇక పట్టణాలకు వెళ్ళ వలసిన అవసరం లేదన్నారు. తాము కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి నిర్మించినప్పటికీ నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటు ధరలలో అందిస్తామని పేర్కొన్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకున్న అధునాతన పరికరాలు ఆసుపత్రిలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీగా ప్రారంభిస్తున్న ఈ ఆసుపత్రిని రాబోయే రోజుల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చి దిద్దనున్నట్లు వివరించారు.

# పెద్దాపురం ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు




పెద్దాపురం, జూలై 1, జి ఎస్ బి వార్త : పెద్దాపురం ఏరియా ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. ఆసుపత్రి సూపరిండెంట్ రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు మడికి రాంబాబు ఎస్ విశాలాక్షి గణేష్ పాల్గొని పలు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ వార్డ్ లో రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు, ఇతర అంశాలపై రోగులతో మాట్లాడి వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఉచిత న్యాయ సహాయం పొందగోరు వారు మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బందిని సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా. ఏ శ్రీనివాస్ డా. రాజు, డా. హర్షిత రాజా ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాస్, హెడ్నర్స్ రమాదేవి, ఆరోగ్య మిత్రలు శేఖర్, జగపతి రాజు, పారా లీగల్ వాలంటీర్లు మాసా చంద్రరావు ( చందు), కేవీపీ లక్ష్మి, డి లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్



మోపిదేవి:(జిఎస్ బి వార్త) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మోపిదేవి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన మంత్రి కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి గర్భాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, స్వామి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని బహూకరించారు.

# పేదల సేవలో పెన్షన్ పండుగ డాక్టర్ చప్పిడి



కరప (జిఎస్ బి వార్త) : పేదల సేవలో పెన్షన్ పండుగ ఒకటవ తారీకు వచ్చిందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడు మన ఇంటి తలుపు తడతారా అని ఎదురుచూస్తున్నా ప్రజలు ఎందుకంటే అంత ఆనందం ప్రజల్లో వ్యక్తం చేస్తున్నారు ఈరోజు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ పెన్షన్ అందించడం జరిగింది ప్రతి నెల ఇంటికి వెళ్లి పెన్షన్ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి భారత దేశంలో ఒక్క చంద్రబాబు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం 1వ వార్డులో రమణయ్యపేటలోనూ గంగనాపల్లి మరియు కడప మండలం కరప గ్రామంలోనూ పెన్షన్ పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈరోజు ముఖ్యమంత్రివర్యులు నెల్లూరు తిరుపతి జిల్లాలలో పర్యటించి అక్కడ హీరో మోటార్స్ సంస్థ ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీని ప్రారంభం చేయనున్నారు ఇందులో సుమారు 4000 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి అలాగే సుమారు 62 లక్షల మందికి ఈరోజు పెన్షన్ ఇవ్వడం జరిగింది అభివృద్ధి సంక్షేమం ముఖ్యంగా ముందుకు తీసుకు వెళుతూ ముఖ్యమంత్రి వెళుతున్నారు వారికి బాసటగా విద్యావ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చి లోకేష్ గారు ముందుకు వెళుతూ అలాగే పవన్ కళ్యాణ్ గారు కూడా పంచదార వ్యవస్థను భారతదేశంలోని నెంబర్ వన్ గా నిలిపి ముందుకు సాగుతూ ప్రభుత్వం ఒక మంచి ప్రభుత్వం అన్నట్టుగా ముందుకు సాగటం జరుగుతుందని ప్రజలందరూ గమనించవలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు అధ్యక్షులు ఆకుల సూరిబాబు సెక్రెటరీ పిల్లి శ్రీధర్ కరప మండల మాజీ మండల అధ్యక్షులు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి దేవు వెంకటేశ్వరరావు,లక్ష్మీ దేవి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ యూరియా సరఫరాకు పటిష్ట చర్యలు..

## కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లాలో అర్హత గల ఏ ఒక్క ఓటరును తొలగించకుండా, తప్పులు లేకుండా, పారదర్శకంగా ఓటర్ల జాబితాను పకడ్బందీగా రూపొందించే లక్ష్యంతో గత 15 రోజులుగా బూత్ లెవెల్ అధికారులు (బిఎల్వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్నారని, ప్రజలు ఈ ప్రక్రియలో భాగస్వామ్యై సజావుగా సాగేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ –సర్, ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎరువులు పంపిణీ అంశాలపై చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో పాత్రికేయులతో సమావేశం నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 16,50,811 మంది ఓటర్లలో ఇప్పటికే 16,22,841 మందికి (98.31%) ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి ప్రక్రియ పూర్తయిందన్నారు. మిగిలిన 27,970 మందికి మరో రెండు మూడు రోజుల్లో ఎన్యూమరేషన్ పత్రాల అందజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 30.81 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు సేకరించి ఆన్‌లైన్ లో నమోదు పూర్తయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ రాబోయే జూలై 14 వరకు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. జిల్లాలో గత జూన్ 15నుంచి ప్రారంభమైన సర్ ప్రక్రియ జూలై 14 వరకు సాగుతుందన్నారు. అనంతరం సేకరించిన వివరాల ఆధారంగా జూలై 21 తేదీన ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రజలు బిఎల్వోల వద్ద ప్రీ–ప్రింటెడ్ ఎన్యుమరేషన్ పత్రాలోని వివరాలను సరిచూసుకుని, అందులో ఒక ప్రతిని అక్నాలెడ్జ్‌మెంట్‌గా తమ వద్ద ఉంచుకుని, రెండో ప్రతిని కలర్ ఫోటో జత చేసి తిరిగి బిఎల్వో కి అందించాలని కోరారు. ఒకవేళ ఎలక్టర్ ఫోటో ఇవ్వని పక్షంలో, వారు అందుబాటులో ఉంటే బిఎల్వో తన మొబైల్ యాప్ ద్వారా లైవ్ ఫోటో తీసుకుంటారని తెలిపారు. ఇంట్లో ఎవరైనా అందుబాటులో లేకపోతే కుటుంబ సభ్యులు ఆ ఫామ్ నింపవచ్చని, లేదా తాత్కాలికంగా బయట ఉన్నవారు జశీవతీ.వఎఱ.ప్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని, కాబట్టి ఓటు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు ముఖ్యంగా 2002 నాటి పాత ఎస్ఐఆర్ వివరాలను (అప్పట్లో ఓటు ఏ నియోజకవర్గం, ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో ఆ వివరాలు) అడుగుతారని, ఒకవేళ అప్పటికి 18 ఏళ్లు నిండని వారు ఉంటే వారి తల్లిదండ్రులు లేదా తాతగారు, నానమ్మల నాటి ఓటు వివరాలను సేకరిస్తారని కలెక్టర్ వివరించారు. ఒకవేళ ఇవేవీ లేకపోయినా కంగారు పడనవసరం లేదన్నారు. బిఎల్వోలు మూడు సార్లు ఓటర్ల గృహాలను సందర్శించినా అందుబాటులో లేని ఇళ్లకు నోటీసులు అంటించి, వారిని 'షిఫ్టెడ్' గా నమోదు చేస్తామని, అలాగే మరణించిన వారి వివరాలను సేకరించి డ్రాఫ్ట్ రోల్ నుండి తొలగిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్యుమరేషన్ ఫామ్స్ తిరిగి సమర్పించని వారి ఓట్లు డ్రాఫ్ట్ రోల్‌లో తొలగించ బడతాయని, అయితే డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్ అయ్యాక ఎవరైనా తమ ఓటు అన్యాయంగా తొలగించబడిందని భావిస్తే.. ప్రభుత్వ ఐడి కార్డ్, పాస్‌పోర్ట్, బర్త్ సర్టిఫికేట్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్, బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్, ా×జ ఐడి కార్డ్, పెన్షన్ ఆర్డర్, పర్మనెంట్ రెసిడెన్సీ సర్టిఫికేట్, ఫారెస్ట్ హక్కు పత్రాలు, ఎన్ఆర్సీ వివరాలు, ఫ్యామిలీ రిజిస్టర్, లేదా కేటాయించిన ఇల్లు/భూమి పత్రాలు వంటి 14 రకాల డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదానిని సమర్పించి ఈఆర్వో వద్ద క్లెయిమ్ చేసుకోవచ్చని, అక్కడ తిరస్కరణకు గురైతే జిల్లా కలెక్టర్ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్స్(బిఎల్ఏ) సమక్షంలో సమావేశాలు ఏర్పాటు చేసి షిఫ్ట్, డెత్, డూప్లికేట్ ఓట్లపై చర్చించి ఆ మినిట్స్ రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం 1,640 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడానికి ప్రతి 10 కేంద్రాలకు ఒక సూపర్వైజర్ చొప్పున నియమించామని, వారిపై ఏఈఆర్వో, ఈఆర్వోలు నిరంతరం నిఘా ఉంచుతారని తెలిపారు. ప్రజల సందేహాల నివృత్తి కోసం భారత ఎన్నికల సంఘం కల్పించిన "దీశీశీని ఎశీబతీ ఖ్రీశ్రీ షఱప్త్ర దీూా" సదుపాయాన్ని వాడుకోవచ్చని, అలాగే జిల్లా, మండల స్థాయిల్లో ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. బిఎల్వోలకు రోజువారీ టార్గెట్లు ఇచ్చి పనిని పర్యవేక్షిస్తున్నామని, జెన్యూన్ మెడికల్ సమస్యలు ఉన్న చోట, పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించి జిల్లాలో సర్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివరించారు.

ఎరువుల పంపిణీపై రైతులు ఆందోళన చెందవలసిన పనిలేదు:

జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో, గోదావరి, తూర్పు డెల్టా పరిధిలోని మండలాల్లో యూరియా సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాతో పాటు కృష్ణా జిల్లాను ఎంపిక చేసి ప్రత్యేక యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తోందని, ఇప్పటికే జిల్లాలో 34,652 మంది రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోగా, 5,008 మెట్రిక్ టన్నుల యూరియాను విజయవంతంగా సరఫరా చేశామని వివరించారు. టెక్నికల్, సర్వర్ సమస్యల వల్ల యాప్ డౌన్ అయితే రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఎందుకు ప్రత్యమ్యంగా రైతులు వేచి ఉండకుండా ఉండేందుకు 'కార్డ్ ద్వారా యూరియా పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గత వారం పది రోజులుగా ఎరువులకు సంబంధించి ఎలాంటి సమస్యలు రాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 10,480 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈ సీజన్‌లో దాదాపు 2,40,000 ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేసి దానికి తగినట్లుగా యూరియా, డిఏపి మొబిలైజ్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనారుఝరు. ఎక్కడైనా ఎరువుల సరఫరాపై సమస్యలు ఉంటే రైతులు 24 గంటలూ పనిచేసేలా జిల్లా యంత్రాంగం హెల్ప్‌లైన్ నంబర్ –9849903879 కు కాల్ చేయవచ్చని, వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ లక్ష్మి భవ్య క్లినిక్, కరప




ప్రతి సోమవారం, గురువారం సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు
కరప స్టేట్ బ్యాంక్ ఎదుట శ్రీ లక్ష్మి భవ్య క్లినిక్ వద్ద అందుబాటులో ఉందురు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 88867 99951

డాక్టర్స్ డే శుభాకాంక్షలు




స్వగ్రామంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ
యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న డాక్టర్ ఎం. సత్యస్వరూప్ గారికి
డాక్టర్స్ డే శుభాకాంక్షలతో....
పోలిశెట్టి తాతీలు
మాజీ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు

# డిఇఓ కు విన్నతి పత్రం సమర్పించిన ఎన్ టి ఏ సభ్యులు

ఏలూరు స్థానిక నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ( ఎన్ టి ఏ ) ఏలూరు జిల్లా శాఖ ప్రతినిధులు గౌరవనీయులైన జిల్లా విద్యాశాఖ అధికారి ( డీఈవో ) వారిని మర్యాదపూర్వకంగా కలిసి కుకునూరు,వేలేరుపాడు మండలాల ఉపాధ్యాయులకు విల్లింగ్ ఆధారంగా పోలవరం జిల్లాను ఆప్షన్‌గా ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. కుకునూరు,వేలేరుపాడు మండలాలు భౌగోళికంగా పోలవరం జిల్లాకు సమీపంలో ఉండటం వల్ల ఉపాధ్యాయులు ప్రయాణ సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. విల్లింగ్ ఆధారంగా ఆప్షన్ అవకాశం కల్పిస్తే ఉపాధ్యాయులకు సౌలభ్యం కలగడంతో పాటు పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. డి ఇ ఓ వారు వినతిపత్రాన్ని స్వీకరించి,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మణిపురి రాంబాబు,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు భూక్యా రాము పాల్గొన్నారు.

# సహాయ కార్య నిర్వాహక సమాచార శాఖ ఇంజనీర్ బాబూరావు సేవలు ప్రశంసనీయం

## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడ, జూన్ 20:(జిఎస్ బి వార్త) : ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సహాయ కార్య నిర్వాహక సమాచార ఇంజనీరు సి బాబూరావు అందించిన సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ అభినందించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో అత్యంత నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన అధికారిగా, అందరి మన్ననలు పొందుతూ 33 సంవత్సరాలుగా విశేష సేవలు అందించి మంగళవారం పదవీ విరమణ చేసిన సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు సి బాబూరావును జిల్లా కలెక్టర్ తన ఛాంబరులో ప్రత్యేకంగా అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు. అలాగే బాబూరావు సేవలను ప్రత్యేకంగా కొనియాడుతూ సమాచార శాఖ జోన్–2 జాయింట్ డైరక్టర్ పి తిమ్మప్ప ఆయనకి శుభాభినందనలు తెలియజేశారు. సమాచార పౌర సంబంధాల శాఖలో మూడు దశాబ్దాల పాటు అంకిత బావంతో సేవలందించిన బాబూరావు 1994లో విజయవాడలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1998లో సహాయ సమాచార ఇంజనీర్గా పదోన్నతి పొంది కాకినాడ, రాజమండ్రికి లలో పనిచేసారు. 2020లో సహాయ కార్య నిర్వాహక సమాచార ఇంజనీరుగా పదోన్నతిపై ఏలూరులో బాధ్యతలు చేపట్టి, భీమవరం, కాకినాడలలో పనిచేసి, ప్రస్తుతం కాకినాడ జిల్లా డిఐపిఆర్ఓ కార్యాలయంలో మంగళవారం పదవీ విరమణ చేశారు. సమాచార శాఖలో ఆయన చూపిన ప్రతిభను, తోటి ఉద్యోగుల పట్ల ఆయన ఆత్మీయత, అనుబంధాలను సహచర అధికారులు, సిబ్బంది ఈ సందర్భంగా కొనియాడారు. పదవీ విరమణ చేసిన బాబూరావును డిఐపిఆర్ఓ కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి, ఆయన రిటైర్మెంట్ అనంతర జీవితం శాంతి, సౌఖ్యాలతో సాగాలని ఆకాంక్షిస్తూ ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో పి రవి, ఏపీఎస్ జి ధర్మరాజు, సీనియర్ అసిస్టెంట్లు సురేష్, కృష్ణవేణి, పీఆర్వో ఎస్ అజయ్, ఐటి ఎన్. సూరయ్య, టైపిస్టు జె భారతి, ఫోటోగ్రాఫర్ సిహెచ్ నరేష్ బాబు, వీడియో గ్రాఫర్ ఐ నాగార్జున, కార్యాలయ సిబ్బంది కె గోపీకృష్ణ, ఎ మాధవకృష్ణ, కె లక్ష్మీకాంతం, జె సతీష్ బాబు, వై వెంకట్, సూర్యనారాయణ పాల్గొన్నారు.



# డాక్టర్ అడ్డాల అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయం..డా నాయుడు

కాకినాడ, (జిఎస్ బి వార్త ) స్థానిక ఆదిత్య కళాశాలలో డాక్టర్ బి ఇ వి ఎల్ నాయుడు ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శ్రీ సత్య దంత వైద్యశాల వైద్యులు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పురస్కార గ్రహీత డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా నాయుడు మాట్లాడుతూ "డాక్టర్ అడ్డాల ,దంత వైద్య రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగి ఉండటమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, సమాజంలో నోటి ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం కోసం ఆయన విస్తృతంగా కృషి చేస్తున్నారని, ముఖ్యంగా విద్యార్థులలో చిన్నతనం నుంచే దంతాలను ఎలా రక్షించుకోవాలనే అంశంపై పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, ఉచితంగా డెంటల్ కిట్లను పంపిణీ చేస్తూ, సరైన పద్ధతిలో బ్రష్ చేయడం మరియు నోటి పరిశుభ్రత పట్ల ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని,పొగాకు రహిత సమాజం కోసం ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారని, దంత వైద్య రంగంలో 28 సంవత్సరాలకు పైగా అపారమైన అనుభవం కలిగిన ఆయన కాకినాడ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు అత్యాధునిక మరియు నాణ్యమైన దంత వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చి, ఎంతో మంది రోగుల నమ్మకాన్ని చూరగొన్నారని, వైద్య వృత్తిని కేవలం జీవనోపాధిగా కాకుండా, సమాజ సేవకు ఒక మార్గంగా ఎంచుకుని ,డాక్టర్ అడ్డాల సత్యనారాయణ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శనీయం అని అన్నారు. డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" భారతదేశంలో ప్రతి సంవత్సరం జూలై 1వ తేదీన ప్రసిద్ధ వైద్యులు మరియు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్




బిధాన్ చంద్ర రాయ్ గారి జయంతి మరియు వర్ధంతిని పురస్కరించుకుని 'జాతీయ వైద్యుల దినోత్సవం' జరుపుకుంటారని, సమాజానికి వైద్యులు చేసే సేవలను గుర్తించడం మరియు వారికి కృతజ్ఞతలు చెప్పడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని ,?"వైద్యో నారాయణో హరిః " సమాజానికి ఆరోగ్యాన్ని, రోగులకు కొత్త జీవితాన్ని ఇచ్చే వైద్యులందరికీ 'జాతీయ వైద్యుల దినోత్సవ' శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ తేజేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.